


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 24-08-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 324 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## 2022లోపు

# అందరికీ సొంతిళ్లు

- ఇది ప్రధాని మోదీ కల
- భారత్ ప్రజలకు 75వ స్వాతంత్ర్యపు కానుక
- రక్షా బంధన్ పండుగకు ఆడపడుచులకు సొంతిళ్లు



అహ్మదాబాద్: భారతీయులందరికీ 2022లోపు సొంత ఇళ్లు ఉండాలన్నదే తన కల అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఆ ఏడాది భారత్ 75వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకోనుందని వ్యాఖ్యానించారు. గురువారం గుజరాత్‌లో పర్యటిస్తున్న ఆయన రాష్ట్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. వల్సద్ జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద నిర్మించిన సుమారు లక్ష ఇళ్లలో గురువారం గృహ ప్రవేశాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా జజ్వా గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని ప్రసంగిస్తూ... ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద సొంతిళ్లు పొందిన మహిళలతో ఈ రోజు నాకు మాట్లాడే అవకాశం వచ్చింది. రక్షా బంధన్ పండుగకు ఆడపడుచులకు సొంతిళ్లు ఇవ్వడం కన్నా గొప్ప బహుమతి ఏదీ ఉండదు. ఆ పండుగకు కొన్ని రోజుల ముందే గుజరాత్‌లోని లక్ష మంది మహిళలు సొంతిళ్లు పొందారు. అలాగే, భారతీయులందరికీ 2022లోపు సొంతిళ్లు ఉండాలన్నదే నా కల. ఆ ఏడాది భారత్ 75వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకోనుంది. ఇప్పటి వరకు రాజకీయ నాయకులు సొంతిళ్లు నిర్మించుకున్నారనే వార్తలనే మనం విన్నాం. కానీ, ఇప్పటి నుంచి పేదలు సొంతిళ్లు పొందారనే వార్తలు వింటాం అని మోదీ అన్నారు.

ప్రధానమంత్రి ఆవాజ్ యోజన కింద ఇళ్లు పొందేందుకు ఎటువంటి లంచాలు ఇచ్చుకునే అవసరం లేదు. ఈ పథకం ప్రయోజనాలు పొందాలంటే మధ్యవర్తులను సంప్రదించాల్సిన పని లేదు. అప్పట్లో బ్యాంకులు పేదలకు అప్పులిచ్చే పరిస్థితి లేదు. కానీ, ఇప్పుడు అవి పేదల వద్దకే వచ్చి రుణాలిస్తామని అంటున్నాయి. గుజరాత్ నాకు ఎన్నో నేర్పించింది. ప్రధానమంత్రి తరువాయి 2లో..

# అవకాశాలు అందిపుచ్చుకోండి

- ఫలితాలు వచ్చే వరకూ కష్టపడండి
- విద్యార్థులకు దిశానిర్దేశం.. విద్యార్థి దశ కీలకమైనది
- ఉద్యోగం చేసే స్థాయి నుంచి ఇచ్చే స్థాయికి ఎదగాలి
- వచ్చే నాలుగేళ్లలో 34 లక్షల ఉద్యోగాలు
- 16 లక్షల కోట్ల మేర వివిధ కంపెనీలతో ఒప్పందాలు
- కేంద్రం సాయం చేయకున్నా అభివృద్ధిలో రాజీలేదు
- జ్ఞానభేరి సభలో ఏపీ సీఎం చంద్రబాబు




విశాఖపట్నం: పలు కంపెనీలతో రూ.16 లక్షల కోట్ల మేర ఒప్పందాలు కుదుర్చుకున్నాం.. వచ్చే నాలుగేళ్లలో 34 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. విశాఖ ఆంధ్రావర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన జ్ఞానభేరి కార్యక్రమంలో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జీవితంలో అన్నింటి కంటే విద్యార్థి దశ కీలకం. విద్యార్థి దశలోనే లక్ష్యాలు నిర్దేశించుకుని సాధించాలి. విద్యార్థిగా ఉన్నప్పుడే ఎమ్మెల్యే కావాలని సంకల్పించుకున్నా. బిల్‌గేట్స్‌కు నా విజన్ వివరించి మైక్రోసాఫ్ట్ హైదరాబాద్‌కు వచ్చేలా కృషి చేశా. మీరు మీ లక్ష్యాలను చేరుకోవడానికి అవకాశాలు అందిపుచ్చుకోండి. ఫలితాలు వచ్చే వరకు కష్టపడాలి, అప్పుడే నాయకత్వం సాఫల్యం అవుతుంది అని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.

రాష్ట్రంలో ఇంజినీరింగ్, వైద్య కళాశాలలు గణనీయంగా పెంచామని తెలిపారు. ఐటీ అస్సలు లేని స్థాయి నుంచి 17శాతానికి తీసుకురాగలిగామన్న చంద్రబాబు.. యువత ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి ఉద్యోగాలు ఇచ్చేస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఎల్ఈడీ దీపాల వినియోగం వల్ల రూ.40 కోట్ల మేర మిగులు సాధించామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా గ్రామాల్లోనూ 25వేల కిలోమీటర్ల మేర సిమెంటు రోడ్లు వేశామన్నారు. తెదేపా తరువాయి 2లో..

## బిరబిరా కృష్ణమ్మ..

# శ్రీశైలం 8 గేట్లు ఎత్తివేత



అమరావతి: శ్రీశైలం జలాశయానికి వరద నీరు పోటెత్తుతోంది. ఆనకట్ట 8 గేట్లు ఎత్తి సాగర్‌కు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జలాశయానికి 2,94,239 క్యూసెక్కుల నీరు వస్తుండగా 3,19,948 క్యూసెక్కులను దిగువకు వదిలేస్తున్నారు. జలాశయం ప్రస్తుత నీటిమట్టం 883.30 అడుగులు. పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు. ప్రస్తుత నీటి నిల్వ 206.09 టీఎంసీలు కాగా పూర్తిస్థాయి నీటి నిల్వ 215 టీఎంసీలు.

కృష్ణానదిలో అటు ఆలమట్టికి, ఇటు తుంగభద్రకు వరద వస్తుండటంతో శ్రీశైలంలోకి ప్రవాహం నిలకడగా ఉంది. మరో వంద టీఎంసీలు వస్తే నాగార్జునసాగర్ తరువాయి 2లో..

## ప్రజల న్యాయం కోసమే

# జగన్ పోరాటం

- రానున్న ఎన్నికల్లో జగన్ సీఎం అవడం ఖాయం
- జగన్ సమక్షంలో వైకాపాలో చేరిన రిటైర్డ్ ఎస్పీ ప్రేమ్‌బాబు



విశాఖపట్నం: ప్రజలకు జరిగిన అన్యాయం కోసం పోరాటం చేసే వ్యక్తి వైకాపా నేత జగన్ ఒక్కడేనని, అందుకే జగన్‌కే మీరు ఓటు వేసి తరువాయి 2లో..

## పారదర్శకంగా

# ఎన్నికలు నిర్వహిస్తాం

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆర్‌పి సిసోడియా
- కొత్తగా వివి ప్యాడ్‌లు ఏర్పాటు
- ఓటు నమోదు ఓటరుకు తెలిసే అవకాశం
- రాష్ట్రంలో 3 కోట్ల 53 లక్షల ఓటర్లు
- 45 వేల పోలింగ్ కేంద్రాలు



విశాఖపట్నం: రాష్ట్రంలో రానున్న సాధారణ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆర్‌పి సిసోడియా స్పష్టం చేశారు. సెప్టెంబర్ 1వ తేదీన ఓటరు జాబితాను ప్రచురిస్తామని పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం కలక్టరు కార్యాలయపు సమావేశ మందిరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరువాయి 2లో..

# పాములు బాబోయ్ పాములు..

### ఊళ్లనిండా వందల సర్పాలు .. కేరళలో కాదు ఆంధ్రాలోనే!



విజయవాడ: అసలే వరద ముంపుతో కుదేలైన ఆ గ్రామాల ప్రజలను ఇప్పుడు పాములు బెంబేలెత్తిస్తున్నాయి. ఒక్కటి కాదు రెండు కాదు... పది కాదు... ఇరవై కాదు... వందల సంఖ్యలో పాములు ఊళ్లమీద కట్టలుకట్టలుగా వచ్చిపడుతున్నాయి. అసలే వర్షాల ధాటికి నిండా మునిగిన ఈ జనాలను విషసర్పాల కాట్లు నిలువెల్లా వణికిస్తున్నాయి. పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లో పాము కాట్లతో వందలమంది ఆస్పత్రులకు పరుగులు పెడుతున్న పరిస్థితి... అయితే ఎంత వరద నీరొచ్చినా ఇంతకుముందెన్నడూ ఈ స్థాయిలో పాములు ఊళ్లమీదకు రాలేదని చర్చించుకుంటున్న జనం ఏదో జరిగిపోతోందంటూ భీతిల్లిపోతున్నారు. ఎందుకిలా జరుగుతోందని మధన పడిపోతున్నారు?. ..వివరాల్లోకి వెళితే...

అక్కడ...పాముల భయం... పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లో వరద ముంపు ప్రాంతాల ప్రజలను పాముల భయం బెంబేలెత్తిస్తోంది. భారీ వర్షాలు, వరదనీటి ప్రవాహాల కారణంగా పెద్దఎత్తున పాములు కొట్టుకు రావడమే కాదు పుట్టలు, బొరియలు, భూమి నెర్రెల నుంచి బయటకు వచ్చి ఊళ్లల్లోకి ప్రవేశిస్తున్నాయి. ఆ క్రమంలో అవి ప్రాణభయంతోటి కనబడిన వారినల్లా కాటేస్తున్నాయి. అవును ఇప్పుడు అదే జరుగుతోంది... నిడదవోలులోని ఎర్రకాల్వ వద్ద గురువారం నాడు ఆరుగురిని పాములు కాటేయడంతో హుటాహుటిన వారిని దగ్గర్లోని ఆస్పత్రికి తరలించారు. మరోవైపు కృష్ణా,గుంటూరు జిల్లాల్లో పాముల కాటుకు గురైన వారి సంఖ్య 100 కు చేరువవుతోంది. రక్షణ కోసం...కర్రలతో కాపలా గ్రామాల్లో ఎటుచూసినా పాములే కనబడుతుండటంతో తమ వారి ప్రాణాలు కాపాడుకునేందుకు రైతన్నలు కర్రలు చేతబట్టి వంతుల వారీగా కాపలాలు కాస్తున్నారు. అదేమిటి పాములు కంటబడేటట్లు తిరుగుతాయా అనుకోవద్దు?... ఉంది ఒకటో అరా పాము కాదు కదా... ఏ ఊళ్లో చూసినా పదుల సంఖ్యలో పాములు తిరుగాడుతుండటంతో కనిపించిన వాటిని కనిపించినట్లు హతమారుస్తున్నారు గ్రామస్థులు. కృష్ణా జిల్లా కోడూరు మండలం విశ్వనాథపల్లి గ్రామంలో పాముల దెబ్బకు రైతన్నలు కాపలా కాస్తున్న దృశ్యమిది. వరద భీభత్సం... పాముల దాడి ఇందుకు కారణం ఇటీవలికాలంలో ఎన్నడూ భారీ వర్షాలు... ఎడతెరిపి లేని వానలు లేక పోవడంతో వాగులు, వంకలు పొర్లిందే లేదు. అయితే ఇటీవలి భారీ వర్షాల తాకిడికి అన్ని వైపులా వరద నీరు దూసుకురావడంతో ఏళ్ల తరబడి ఆవాసాలుగా చేసుకున్న పుట్టలు, కలుగులు, బొరియలు మూసుకు పోవడంతో విష సర్పాలు ఒక్కసారిగా వెల్లువలా బయటపడ్డాయి. ఎలాగంటే నీటి ప్రవాహాల్లోనే ఆ పాములు పెద్ద సంఖ్యలో కొట్టుకుపోతూ కనిపిస్తున్నాయి. కొన్ని చెట్ల మీదకు, గట్ల మీదకు ఎగబాకుతున్నాయి. మరికొన్ని నేరుగా తరువాయి 2లో..




# ప్రకాశం పంతులుకు ఘన నివాళి

### నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్



విశాఖపట్నం: ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు ఆంధ్ర కేసరి, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు 146వ జయంతి సందర్భంగా విశాఖ జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయపు సమావేశ మందిరంలో టంగుటూరి ప్రకాశం



# గ్రామాల సమస్యల పరిష్కరించేందుకే గ్రామదర్శి

## ఆర్డీవో విశ్వేశ్వరరావు

గొలుగొండ : గ్రామాల్లో సమస్యల పరిష్కరించేందుకే గ్రామదర్శిని కార్యక్రమ ఉద్దేశ్యమని నర్సీపట్నం ఆర్డీవో వి.విశ్వేశ్వరరావు అన్నారు. గురువారం గొలుగొండలో జరిగిన గ్రామదర్శిని కార్యక్రమంలో ఆయన హాజరై మాట్లాడారు. గ్రామాల్లో సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గ్రామాల్లో నిర్మించిన మరుగుదొడ్లను వినియోగించుకుంటూ ప్రతీ ఒక్కరూ సంపూర్ణ పారిశుద్యానికి సహకరించాలన్నారు. అలాగే గ్రామాల్లో ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యపై ప్రజలు ఆర్‌డిఒకు ఫిర్యాదు చేశారు. దీంతో తాగునీటి సమస్యకు కారణమైన పైపులైన్లు వెంటనే మరమ్మత్తులు చేయించి తాగునీరు అందించాలని ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ శ్రీనివాస్‌నపు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి గోపిమోహన్, తహశీల్దార్ అంబేద్కర్, ఎంపిడిఒ సువర్ణరాజు, నీటిపారుదలశాఖ జేఈఈ రామన్నపాత్రుడు, ఐసిడిఎస్ పిఒ శ్రీకళ, విద్యుత్ ఏఈ నాగరాజు, ఈఒపిఆర్‌డి త్రిమూర్తులు, మాజీ సర్పంచ్ పి.నాగేశ్వరరావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



గొలుగొండలో గ్రామదర్శినిలో పాల్గొన్న ఆర్‌డిఒ విశ్వేశ్వరరావు

## కేరళ వరద బాధితులకు జివియంసి సిబ్బంది రూ.42 లక్షలు వితరణ

### - కమిషనర్ హరినారాయణన్

విశాఖపట్నం : ఇటీవల కురిసిన భారీవర్షాలకు, వరదలకు కకావికలమైన కేరళ వరద బాధితుల సహాయార్ధం రూ.42 లక్షల చెక్కును ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకు జివియంసి కమిషనర్ అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ హరినారాయణన్, జివియంసి సిబ్బందిని ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అభినందించారు.

# ఫలితం దక్కని సీఎం ఏరియల్ సర్వే

### – జలదిగ్బంధంలో లంక గ్రామాలు

### – రాతలకే పరిమితమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు



కాకినాడ: జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి వరద ఉధృతి కొనసాగుతోంది ఈ వరద ఉధృతిలో నాలుగు రోజులుగా లంక గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి ప్రజలు భయాందోళనలతో బిక్కుబిక్కు మంటున్నారు ధవళేశ్వరం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతుంది 14 లక్షల 79 వేల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు లంక గ్రామాల్లో కాకుండా చింతూరు దేవి పట్నం,వి ఆర్ పురం, మండలాల్లోని వందలాది గిరిజన గ్రామాలలో వరద ఉధృతి కొనసాగుతోంది శబరి నది అయితే ప్రస్తుత నీటి వరద ఉధృతి తగ్గుతుంది నిన్న సాయంత్రం 15.2 అడుగుల నీటిమట్టం ప్రస్తుతం ఏడు అడుగుల సమీపంలో ఉంది ఈరోజు రాత్రికి నీటిమట్టం మరింత తగ్గే అవకాశం ఉంది లంక గ్రామాలలో నివసిస్తున్న ప్రజలకు సేవలందించడంలో జిల్లా అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైనట్లు స్పష్టంగా కనిపిస్తుంది నిత్య అవసర వస్తువులను కూడా తీసుకోలేని పరిస్థితుల్లో లంక గ్రామాల ఏజెన్సీ గ్రామాల ప్రజలు ఆకలి కేకలతో జీవనం సాగిస్తున్నారు సఖినేటిపల్లి ముమ్మిడివరం లంక గ్రామాలలో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కనీస సౌకర్యాలు కూడా తీర్చుకోలేని పరిస్థితులలో వరద బాధిత కుటుంబాలు ఉన్నాయి నిన్న సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏరియల్ సర్వే చేసిన ఫలితం మాత్రం శూన్యం గానే ఉందని ప్రజలు తమ ఆవేదనను వెల్లబుచ్చు కుంటూన్నరు ఇప్పటికైనా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు దీని పై స్పందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# త్రాగునీరుకు సారగుడ మహిళలు పాట్లు



అనంతగిరి: మండలంలోని కోనాపురం పంచాయతీ సారగుడ గ్రామంలో నలబై గిరిజన కుటుంబాలు కలవు ఈగ్రామంలో 200మంది జనాభా కలరు త్రాగు నీరునకు గ్రామానికి ఒక బావికలదు గ్రామంలో త్రాగునీరు నకు చాలా ఇబ్బందులతో ప్రజలు చాలాబాదలు పడుచున్నారు ఎన్ని ప్రభుత్వాలు మారినా మాకు మంచినీరు ఇప్పించుటలేదు బావినీరు త్రాగి మాకుజ్వరాలు వచ్చి చాలా బాదలు పడుచున్నామని గిరిజన మహిళలు తెలిపారు ఇప్పటికైనా అధికారులు స్పందించి మాగిరిజనులకు త్రాగునీరు సౌకర్యం కల్పించాలని మహిళలు కోరుచున్నారు.

# ప్రభుత్వపధకాలు సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్పీడీఓ రమేష్ రామన్




అనంతగిరి. మండలంలోని గుమ్మపంచాయతీ గుమ్మ గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద ఈరోజు అనంతగిరి ఎమ్పీడీఓ రమేష్ రామన్ అద్యక్షతన గ్రామదర్శిని కార్యక్రమము జరిగింది ఈ కార్యక్రమములో అనంతగిరి మండలపరిషత్ అభివృద్ధి అధికారి రమేష్ రామన్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పధకాలు ప్రజలకు చేరేలా చూడాలని ఇంతవరకు ప్రభుత్వం చేపట్టిన పథకాలు ప్రజలకు తెలియపరచడం ఇంకా ప్రజలకు కావలసినవి ప్రభుత్వం దృష్టి కి తీసుకువెల్లడం అనితెలిపారు గ్రామదర్శిని కార్యక్రమమునకు మండలంలోని అన్ని శాఖల అధికారులు హాజరవుతున్నారని కనుక ఏమైనా సమస్యలు ఉంటే మాదృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమమునకు గుమ్మ ఎమ్పీటీసీ సభ్యులు సోమునాయుడు ఈఓఆర్ డి మల్లేశ్వరరావు ఇరిగేషన్ ఏఈఈ రామ్ లక్ష్మణ్ గృహ నిర్మాణ శాఖ ఏఈఈ రవిబాబు మిగతా అధికారులు పాల్గొన్నారు.

# ఓపెన్ 10వ తరగతికి ప్రవేశాలు

కొయ్యూరు : ఈ విద్యా సంవత్సరం 2018-2019 నుండి స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు ఓపెన్ 10వ తరగతి, ఇంటర్మీడియేట్ ద్వారా ప్రవేశాలు జరుగుతున్నాయని ప్రధానోపాధ్యాయులు టి.రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు పాఠశాలకు వచ్చి వివరాలు తెలుసుకొని దరఖాస్తులను అందజేయాలని కోరారు. ప్రభుత్వ సార్వత్రిక విద్యాపీఠము ఎస్-ఎస్‌సి ద్వారా ఈ ప్రవేశాలు జరుగుతున్నా యన్నారు. ఇతర వివరాలకు 9441383169 నెంబరుకు సంప్రదించాలన్నారు.

## గర్నికం కేజిబివిలో క్రీడా మైదానం

రావికమతం : గర్నికం కస్తూర్భా గాంధీ విద్యాలయంలో ఎట్టకేలకు క్రీడా మైదానంను రూ.80వేలతో ఏర్పాటు చేశారు. ఇక్కడసుమారు 200 మంది బాలికలు చదువుతున్నారు. వీరికి క్రీడలకు అవసరమైన స్థలం లేకపోవడంతో ఆటల్లో వెనుకబడి పోతున్నారు. ఈ విషయమై విద్యాలయం ఎస్ఒ ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్లడంతో పాఠశాలకు అనుకొని ఉన్న స్థలంలో క్రీడా మైదానం ఏర్పాటు చేశారు.

## శివసదన్ కాటేజీ నిర్మాణానికి రూ.10 లక్షలు విరాళము



అన్నవరం: తూ.గో.జిఇ ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో సత్యగిరి కొండపై దాతల విరాళముతో నిర్మిస్తున్న 138 గదుల శివసదన్ సత్రం నిర్మాణానికి తూ.గొ.జిల్లా రాజమహేంద్రవరంకు చెందిన తిరుమల ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్ అధినేత నున్న.తిరుమలరావు రూ.10 లక్షలు విరాళమును దేవస్థానం ఈవో ఎమ్.జితేంద్రకు అందజేశారు.

## వైయస్ఆర్ సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా శెట్టిబత్తుల కుమార్ రాజా



అన్నవరం: తూ.గో.జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ పార్లమెంటరీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా అన్నవరం గ్రామానికి చెందిన శెట్టిబత్తుల. కుమార్ రాజాను వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్. జగన్మోహన్ రెడ్డి ఆమోదంతో పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించడంతో జిల్లాలోని వైయస్ఆర్ సీపీ నేతలు హర్షము వ్యక్తం చేసారు. గతంలో ఈయన అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యునిగా, శంఖవరం మండలం ఎంపీపీగా, నేషనల్ టెక్స్ టైల్స్ కమిటీ సభ్యునిగా, ఎఫ్ సిఐ రాష్ట్ర స్థాయి కన్సల్టేటివ్ కమిటీ సభ్యునిగా, ఇందిరాగాంధీ జాతీయ గిరిజన విశ్వవిద్యాలయం సెనేట్ కమిటీ సభ్యునిగా పలు సేవలు అందించిన ఈయన 2016 నుండి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో అనేక సేవలు అందిస్తున్నారు. ఈయన జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఎన్నికపట్ల అన్నవరం వైయస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేసారు.

## ఘనంగా టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి ఉత్సవాలు

అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరంలో కీ.శే.టంగుటూరి. ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకొని ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఫెడరేషన్ ఆద్వర్యంలో జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు డి.ఆనంద్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయిన టంగుటూరి.ప్రకాశం పంతులు ఉమ్మడి రాష్ట్రంగా ఉండే ఆంధ్రాకు భాషాభిప్రాయాల్లో తేడా ఉందని తెలుగు వాళ్ళకు వేరొక రాష్ట్రం కావాలని కృషిచేసిన వ్యక్తి.అదేవిధంగా బ్రిటిష్ వార్కి ఎదురుగా నిలబడి పోరాడిన స్వతంత్ర సమరయోధుడు ఈయన అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బి.శివరాజు, ఆనంద్, ప్రసాద్, చిట్టిబాబు, శివరామకృష్ణ, కుశరాజు, లక్ష్మణ్, వరహాలు తదితరులు పాల్గొన్నారు.

## నేడుఎలక్ట్రికల్ చార్జింగ్ స్టేషన్ ప్రారంభం

పరవాడ: మండలంలోనినేషనల్ దర్మల్ పవర్ విద్యుత్ కేంద్రంవారి సౌజన్యంతో నూతనంగా విద్యుత్ తొచార్జింగ్ పెట్టే నాలుగు చక్రాలవాహనాలను నడుపుకునేందుకు నేషనల్ దర్మల్ పవర్ కార్పోరేషన్ లిమిటెడ్ అడ్మిన్ స్టేషన్ భవనం వద్దవిద్యుత్ చార్జింగ్ స్టేషనను శుక్రవారము ప్రారంభం జరుగుతుందని, ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిలుగా ఎన్టీపిసి జి.జిఎమ్. ఎ.అర్ . మైతి, జి.వి.ఎమ్ .సి. కమీషనర్ హరినారాయణలు పోల్గొంటారని పి అర్వో టి.మల్లయ్య ఒకప్రకటనలో తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

## 2022లోపు అందరికీ సొంతిళ్లు

ఆవాస్ యోజన కింద ఇళ్లు పొందడంలో మహిళలు ఎంతో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒక్క రూపాయి కూడా లంచం ఇచ్చే అవసరం రాలేదని నాతో చెప్పారు అని మోదీ అన్నారు.

## అవకాశాలు అందిపుచ్చుకోండి

చేసిన కృషి వల్ల నాలుగేళ్లలో మంచి ఫలితాలు వచ్చాయని సీఎం వివరించారు. కేంద్ర ఎక్కడా సహాయపడటం లేదు, హామీలు అమలు చేయడం లేదని వెల్లడించారు. కేంద్రం సహకరించకపోయినా.. రాష్ట్రాభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీపడేది లేదని చంద్రబాబు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప, మంత్రి గంటా శ్రీనివాసరావు, ఎంపీ అవంతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం 8 గేట్లు ఎత్తివేత

కూడా పూర్తి స్థాయి నీటిమట్టానికి చేరుతుంది. ప్రస్తుతం వస్తున్న వరద ఈ నెలాఖరు వరకు కొనసాగితే కృష్ణా బేసిన్‌లో అన్ని రిజర్వాయర్లు పూర్తి స్థాయి నీటిమట్టాలతో కళకళలాడతాయి. పులిచింతల దిగువన వచ్చిన వర్షంతో ప్రకాశం బ్యారేజీ నుంచి 33 టీఎంసీలు సముద్రంలోకి వెళ్లింది.

## పాములు బాబోయ్ పాములు..

జనావాసాల్లోకి చొచ్చుకువస్తున్నాయి. తమ్మిలేరు ఉధృతికి గడచిన నాలుగు రోజులుగా కొట్టుకొచ్చిన విష సర్పాల సంఖ్య వందల్లోనే ఉందంటున్నారు. ఇప్పటిదాకా మెట్ట ప్రాంతంలో ఆవాసాలు ఉంటున్న తాచులు, పొడపాములు ఒక్కసారిగా బయటపడగా... అసలు తామింతవరకూ చూడని భీకర పరిమాణంలో ఈ పాములు ఉండటంతో జనం వాటిని చూస్తేనే పైప్రాణాలు పైనే పోయే పరిస్థితి కనిపిస్తోంది. తాచుపాములైతే ఏకంగా తొమ్మిది, పది అడుగులు ఉంటున్నాయంటున్నారు. బుసలు కొడుతూ, పడగ విప్పుతూ, నీళ్ళల్లో కొట్టుకు పోతూ వాటిని చూస్తుంటే జనం ఆందోళన అంతాఇంతాకాదు. వాటిని తలచుకుంటేనే వణుకొస్తోందంటున్నారు ప్రత్యక్ష సాక్షులు. ఇక వీటికి మండ్రకప్పలు, తేళ్ళు, జర్రుల బాధ తోడవడంతో జనాల బాధ అంతాయింతాకాదు. ఇంతకు... ముందెప్పుడూ చూడలేదు సాధారణంగా ఈ మధ్యన పాములు ఎక్కువగానే కనిపిస్తున్నాయి. వరదలొస్తే గాని తెలియలేదు. చీమలు పాకినట్టుగా పాములు వెళ్తున్నాయి. ఇంత సంఖ్యలో ఎప్పుడూ చూడలేదు. ఇవన్నీ ఏదొక మూలకు చేరి ప్రస్తుతానికి మకాం వేసినా, అందరూ జాగ్రత్తలు పాటించకపోతే నష్టమే' అని కోటేశ్వర దుర్గాపురానికి చెందిన రైతు చెప్పారు. ఏజెన్సీ ప్రాంతంలోనూ ఇలాంటి పరిస్థితే నెలకొంది. ఎగువ ప్రాంతాల నుంచి వచ్చిన వరదలతో మొదటి రెండు రోజులు పాములు పెద్ద సంఖ్యలోనే కొట్టుకొచ్చాయని చెబుతున్నారు. అవనిగడ్డ, ఆ చుట్టు ప్రక్కల గ్రామాల్లో ఒక్క రోజులో 45 మంది పాము కాటుకు గురికాగా ఒకే ఊళ్లో 24 మందిని కరిచాయి. దీంతో సాక్షాత్తూ ముఖ్యమంత్రే ఆ పాముల బెడద విషయమై అధికారులను ఆదేశించడంతో పాటు రైతుల్ని అప్రమత్తం చేయాల్సిందిగా సూచించారంటే పరిస్థితితెలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

## ప్రకాశం పంతులుకు ఘన నివాళి

పంతులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయపు పరిపాలనాధికారి ప్రకాశరావు, కలెక్టరేట్ పర్యవేక్షకులు మరియు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తాం


సెప్టెంబర్ 1వ తేదీ నుండి అక్టోబర్ 30వ తేదీ వరకు క్లైములు, ఫిర్యాదులను స్వీకరిస్తామన్నారు. నవంబరు 30వ తేదీ నాటికి క్లైములు, అభ్యంతరాలను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. 2019 జనవరి 3వ తేదీ నాటికి ఓటరు జాబితా రూపొందించి జనవరి 4న తుది జాబితా ప్రచురిస్తామని వెల్లడించారు. డ్రాఫ్ట్ పబ్లిష్ అయ్యాక ఓటరు జాబితాలో పేర్లు నమోదు తొలగింపులకు రెండు నెలల అవకాశం ఇచ్చామన్నారు. 2019 జనవరి 1వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో 3 కోట్ల 53 లక్షల ఓటర్లు ఉన్నారని 45 వేల పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు. రాష్ట్రంలో మరో రెండు లక్షల మేరకు ఓటర్లు పెరిగే అవకాశం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతీ 1100 మందికి ఒక పోలింగ్ కేంద్రాన్ని పట్టణ ప్రాంతంలో 1400 మందికి ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. గతంలో పోలింగ్ కేంద్రంలో బ్యాలట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ మాత్రమే ఉండేవని, సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు వినిస్కాడ్ అనే కొత్త యంత్ర పరికరాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. వివి ప్యాడ్ ఓటరు ఏ అభ్యర్థికి ఓటు వేశారో ఏడు సెకెండ్ల పాటు వివి ప్యాడ్‌లో ఓటరు తెలుసుకోవచ్చునన్నారు. ఎన్నికల సమయంలో ప్రతీ యంత్ర పరికరానికి సీలు వేసి ప్రీసైడింగ్ అధికారికి అందిస్తామని చెప్పారు. పోలింగ్ రోజు మాల్ పోలింగ్ నిర్వహించి సక్రమంగా పని చేస్తున్నదీ లేనిదీ పరిశీలించి సీలు వేస్తామని అన్నారు. ఓటరు ఓటు సక్రమంగా నమోదు కాకపోతే ప్రిసైడింగ్ అధికారికి ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ తేజ్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల న్యాయం కోసమే జగన్ పోరాటం

గెలిపించాలని, వచ్చే ఎన్నికల్లో జగన్ సీఎం అవడం ఖాయం అని రిటైర్డ్ పోలీస్ సూపరింటేండెంట్ ఎజ్జెల ప్రేమ్ బాబు అన్నారు. గురువారం ప్రేమ్‌బాబు జగన్ సమక్షంలో వైకాపాలో చేరారు. కోటవురట్లలో జగన్ నిర్వహించిన పాదయాత్రలో ఆయనను కలిసి నేను మీ అభిమానినని చెప్పారు. జిల్లాలో పాదయాత్ర చేస్తున్న జగన్ పార్టీ కండువా కప్పి ప్రేమ్‌బాబును పార్టీలోనికి ఆహ్వానించారు. ప్రేమ్‌బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ టీడీపీ పాలనలో ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారని అన్నారు. జగనన్న పాలనలో రామరాజ్యం వస్తుందని అన్నారు. జగన్ నేతృత్వంలో జిల్లాలో పార్టీని అభివృద్ధి దిశగా నడిపిస్తానని హామీ ఇచ్చారు. ప్రేమ్‌బాబు సమాజానికి సేవలందిస్తూనే వైకాపాకు సేవలందించాలనే ఉద్దేశ్యంతో తాను ఆ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ప్రేమ్‌బాబు పోలీసు శాఖలో వివిధ హొదాల్లో పని చేసిన అనుభవం ఉందన్నారు. డిపార్టుమెంటలో పలువురి మెప్పు పొందడమే కాక సామాజిక దృక్పథంతో స్కూలు విద్యార్థినీ నిద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్‌లు, పుస్తకాలు మొదలైనవన్నీ అందజేశారు. సామాజిక రంగంలోనే కాకుండా ప్రజాసేవ చేయడానికి రాజకీయరంగాన్ని కూడా ఎంచుకోవడం ప్రధానమే అనే ఉద్దేశ్యంతో తాను వైకాపాలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైకాపా నేతలు, అభిమానులు పాల్గొన్నారు.

# మా గ్రామ సమస్యలు తీర్చండి

## రాష్ట్ర గొర్రెల, మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు




కంచరపాలెంః ఇందిరానగర్-1 కమ్యూనిటీ హాల్ నందు గ్రామ దర్శిని, నగరదర్శిని కార్యక్రమం జరిగినది . ఈ కార్యక్రమమునకు జీవీఎంసీ జోన్ 4 కమిషనర్ రమణ మూర్తి సభాధ్యక్షత వహించారు .ఈ కార్యక్రమంలో 37వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, జన్మభూమి కమిటీ సభ్యుడు మరియు రాష్ట్ర గొర్రెల, మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు పాల్గొని డివిజన్‌లో గల 29 గ్రామాల సమస్యలపై అర్జీ తయారుచేసి జోనల్ కమిషనర్‌కు అందజేశారు .అనంతరం గ్రామాలలో గత 30 ఏళ్ళుగా నిర్మిం చిన సి.సి రోడ్లు , కాలువలు ,మెట్లు పాడైపోవటం వలన పందికొక్కులు తవ్వేయటం వలన కాలువలలో మురుగు నీరు నిల్వఉండిపోయి దోమలు వృద్ధి చెందటం వలన నిరంతరం గ్రామ ప్రజలు మలేరియా ,డెంగ్యూ జ్వరాల బారిన పడుతున్నా రని తెలియజేసారు

తక్షణం మెట్లు ,కాలువలు ,రోడ్లు నిర్మించాలని కోరారు .కొండవాలు ప్రాంతం కావటం వలన ప్రజలు అధికంగా విధి లైట్లు లేకపోవటంతో పాముల వలన చాల ఇబ్బందిగా ఉంటోందని తెలియజేసారు .

వర్షాకాలం కావటంతో కొండ చరియలు విరిగి పెద్ద పెద్ద బండ రాళ్ళు కిందకు జారు తున్నందు వలన సెక్యూరిటీ వాలు నిర్మించాలని కోరారు .శ్రీనివాస నగర్ (బర్మా క్యాంప్) గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనీ కోరారు .డివిజన్‌లో పరిశుధ్యా సమస్య ఎక్కువగా ఉందని పారిశుధ్య సమస్య వలన ప్రజలు తరచు అనారోగ్య పడుతున్నారని పరిశుధ్యా సమస్య పరిష్కరించాలని తెలియజేసారు.

వార్డులో కొత్తగా కొన్ని గ్రామాలలో విద్యుత్ స్తంభాల అవసరం ఉందని వాటిని ఏర్పాటు చేయాలనీ తెలియజేసారు .ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదికారులు, మునగడ చిట్టి బాబు , విశాఖ అర్బన్ జిల్లా కార్యదర్శి ఆవాల నారాయణ స్వామి ,పొదుపు సంఘాల మహిళలు ,తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

## విశాఖ జైలును సందర్శించిన హెచ్.పీ.సీ.ఎల్ డైరెక్టరు




విశాఖపట్నంః హిందుస్తాన్ పెట్రోలియంకు చెందిన మానవ వనరుల నిర్దేశకుడు పుష్ప్ కుమార్ జోషీ గురువారం విశాఖ సెంట్రల్ జైలును సందర్శించారు. జైలు పర్యవేక్షకాధికారి రాహుల్ స్వాగతం పలికి, జైలులో స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్, ఆరిలోవ వారి ద్వారా ప్రస్తుతం జరుగుతున్న ప్లంబింగ్, వెల్డింగ్ కోర్సులలో శిక్షణా కార్యక్రమాన్ని వివరించారు. స్త్రీలకు కూడా ఉపయోగపడే కోర్సులను ప్రవేశపెట్టాల్సిందిగా కోరారు. సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా హెచ్ పీ సీ ఎల్ కొద్దిరోజులక్రితం 10 లక్షల విలువైన పరికరాలను అందజేసినట్లు తెలిపి, ఖైదీలకు ఉపయోగపడే మరిన్ని సౌకర్యాలను అందించాల్సిందిగా అడిగారు. శిక్షణార్థులైన ఖైదీలతో జోషీ సమావేశమై, శిక్షణలో వారు చూపుతున్న శ్రద్ధ, ఆసక్తులను కొనియాడారు. హెచ్.పీ.సీ.ఎల్ ఈ నెల 16 నుండి ప్రారంభించిన స్వచ్ఛతా పక్షోత్సవాలలో భాగంగా ఖైదీలకు దైనందన పరికరాలను అందించారు. ఖైదీల అభివృద్ధికి జైలు యాజమాన్యం చేస్తున్న కృషిని అభినందిస్తూ, తమ కంపెనీ తరపున తప్పక మరిన్ని కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు.

## బాక్సైట్‌పై వైసిపి ద్వంద వైఖరి తగదు

### సిపియం జిల్లా కార్యదర్శి కె.లోకనాధం

విశాఖపట్నంః కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఎపి ప్రతిపక్ష పార్టీ వైఎస్ఆర్ సిపిలు గిరిజనుల మనోభావాలను గౌరవిస్తామని చెబుతూనే విశాఖ ఏజెన్సీలో బాక్సైట్ త్రవ్వకాలు జరపాలని కుట్రలు చేస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి లోకనాధం విమర్శించారు. గురువారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్‌రాక్ కర్మాగారాన్ని తెరిపిస్తామని, 2018 ఆగస్టు 13న మాకవరపాలెంలో వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి ప్రకటించారని ప్రతికల్లో వచ్చిందని, దీనిని సిపిఎం పార్టీ విశాఖ జిల్లా కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు.

వైఎస్ఆర్‌సిపి అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి 2015లో చింతపల్లిలో జరిగిన సభలో మాట్లాడుతూ బాక్సైట్ తవ్వకాలను ఎట్టి పరిస్థితుల్లోను అనుమతించేది లేదని, రాష్ట్ర ప్రభుత్వం అందుకు ప్రయత్నం చేస్తే ప్రతిఘటిస్తామని చెప్పారు. కాని నేడు దానికి భిన్నంగా మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్‌రాక్ కర్మాగారాన్ని తెరిపిస్తామని 2018 ఆగస్టు 13న మాకవరపాలెంలో వైసిపినేత విజయసాయిరెడ్డి ప్రకటించడమంటే గిరిజన, ఉత్తరాంధ్ర ప్రజల మీద ఎంత ప్రేమ వుందో అర్థమౌతోందన్నారు. బాక్సైట్‌ను తవ్వనివ్వమని, మీకు అండగా వుంటామని చెబుతే విశాఖ ఏజెన్సీలో వున్న 2 ఎమ్మెల్యే సీట్లు గిరిజన ప్రజలు గెలిపించారు. ఒకే పార్టీకి చెందిన ఇద్దరు నేతలు ఈ విధమైన ప్రకటనలు చేయడమంటే గిరిజన ప్రజలను మోసం చేయడమే. కాని నేడు బాక్సైట్ తవ్వకాలు జరిపి మాకవరపాలెంలో వున్న అన్‌రాక్ కర్మాగారాన్ని నడుపుతామనడం అంటే గిరిజన ప్రజలపట్ల ఎంత ప్రేమ వుందో అర్థమౌతుంది. జగన్‌మోహన్‌రెడ్డి గారు బాక్సైట్ సమస్యపై పిల్లిమొగ్గలు వేసే వైఖరి ప్రదర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఈ పాదయాత్ర సందర్భంగా బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకమా? లేక అనుకూలమా అనేది బహిరంగ ప్రకటన చేయాలి. లేకపోతే ఉత్తరాంధ్ర ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదు. అన్‌రాక్ వద్దని పెద్దఎత్తున ఉద్యమాలు చేసిన యర్రా పాత్రుడు వైసిపిలో చేరిన తరువాత అన్‌రాక్‌కు అనుకూలంగా ధర్నాలు చేయడం ఎంత వరకు సమంజసం? వైఎస్ఆర్ పార్టీలో చేరిన తరువాతే ఇలాంటి ప్రకటనలు వస్తున్నాయని ప్రజలు అనేక అనుమాలు వ్యక్తం చేస్తున్నారు.

ఈ అనుమానాలను నివృత్తిచేయాల్సిన బాధ్యత మీపై వున్నదని అన్నారు. విశాఖ జిల్లాలో మీ పాదయాత్ర సందర్భంగా బాక్సైట్‌పై స్పష్టమైన వైఖరి తెలపాలని డిమాండ్ చేశారు.

## జగన్ పాదయాత్రను విజయవంతం చేయండి



అనకాపల్లి : .వైఎస్ఆర్‌సిపి అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిర్వహిస్తున్న ప్రజా సంకల్ప యాత్రను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని, ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు అన్నారు. స్థానిక కస్పావీధిలో ప్రజా సంకల్పయాత్రకు జనసమీకరణలో భాగంగా, పార్టీ శ్రేణులు ప్రజలతో గత రెండు రోజులుగా, సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ...

29న అనకాపల్లిలో నెహ్రూచౌక్ జంక్షన్‌లో నిర్వహిస్తున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సభకు 4 వేల మందిని సమీకరించడానికి చర్యలు తీసుకుంటున్నా మన్నారు.

## వివేకానందలో ఆంధ్రకేసరి జయంతి



విశాఖపట్నం : సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధుడు, ఆంధ్రరాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా స్థానిక శ్రీ స్వామి వివేకానంద విద్యా సంస్థలలో గురువారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. విద్యా సంస్థల ప్రధానోపాధ్యాయిని విద్యాలక్ష్మీదేవి, ప్రిన్సిపాల్ అరుణ కుమారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రకేసరి చిత్రపటానికి ముందుగా పూలమాలను సమర్పించి ఘన నివాళులు అర్పించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు గారి జయంతి ఆగష్టు 23న ప్రతి సంవత్సరం రాష్ట్ర వేడుకగా నిర్వహించాలని ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రకాశం పంతులు ఆంధ్రరాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన వ్యక్తిగా అభివర్ణించారు. మద్రాసులో సైమన్ కమీషన్ వ్యతిరేక ప్రదర్శనలో తెల్లవారి తుపాకీకి ఎదురునిలిచి గుండెచూపి కాల్చండిరా కాల్చండి అంటూ దిక్కులు పిక్కటిల్లేటట్లు సింహగర్జన చేసి బ్రిటీష్ వారి తుపాకులు నేలకొరిగేలా చేశారని, దానితో ఆయనను ఆంధ్రకేసరిగా పిలుచుకున్నారని, ఈయన 1872 ఆగష్టు 23న ప్రకాశం జిల్లా కనపర్తి గ్రామంలో జన్మించారని, ఒంగోలులో న్యాయవాది వృత్తి చేపట్టారని, 35వ ఏటనే రాజమండ్రిలో పురపాలక సంఘానికి అధ్యక్షుడు అయ్యారని, న్యాయవాద వృత్తిని చేపట్టారని, స్వరాజ్య పత్రికకు సంపాదకత్వం వహించారన్నారు. పాఠశాల కూడా నడిపారని, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా, రాష్ట్ర ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టారని, ఆయన జయంతిని మన రాష్ట్రం వేడుకగా జరుపుకోవడం ఆనందదాయకమని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యా ర్థులు పాల్గొన్నారు.

## 'గీతం ఛాన్సలర్' పుస్తక ఆవిష్కరణకు ఉపరాష్ట్రపతి

సాగర్‌నగర్ః ప్రముఖ విద్యావేత్త, తత్వశాస్త్ర నిపుణుడు గీతం ఛాన్సలర్ ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు రచించిన 'కొలోనియల్ సండ్రోమ్' పుస్తకాన్ని శుక్రవారం భారత ఉప రాష్ట్రపతి వెంకయ్యా నాయుడు ఆవిష్కరించనున్నారు. భారత దేశంలో ప్రస్తుతం అమలవుతున్న విద్యావిధానం, భారతీయులు అనుసరిస్తున్న తత్వజ్ఞానం, మనో వైజ్ఞానిక శాస్త్రాలు వాస్తవిక భారతీయ శాస్త్రాలను విశ్లేషిస్తూ ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు తన గ్రంధాన్ని రచించారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చి (ఐసిఎస్ఎస్ఆర్) నేషనల్ ఫెలోగా వ్యవహరిస్తున్న ప్రొఫెసర్ కె.రామకృష్ణారావును ఈ సందర్భంగా సన్మానించనున్నారు.

## కొత్తపాలెంలో ఎమ్‌పిఎమ్ ట్రస్టు వైద్య శిబిరం



విశాఖపట్నంః రాష్ట్ర శాసన మండలి సభ్యుడు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఎమ్.పి.ఎమ్. ట్రస్టు ఇటీవల ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి గురువారం 66వ వార్డు కొత్తపాలెంలో 57వ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా డాక్టర్ ఎం.వి.వి.ఎస్. మూర్తి ఉచిత వైద్య శిబిరాల నిర్వహణపై దృష్టి నిలిపిందన్నారు. కలుషిత వాతావరణం కారణంగా కంటి సమస్యలతో పాటు వివిధ రకాల రోగాలతో సతమతమవుతున్న స్థానికులు ఈ వైద్య సేవలు పొందాలన్నారు. ఈ శిబిరంలో మూత్రపిండాల సమస్యలు, స్త్రీల సమస్యలు, క్షయ, మోకాళ్ళలో ఆరుగుదల, గుండె జబ్బులకు, పరీక్షలు జరిపారు. కొత్తపాలెంలో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరం ద్వారా స్థానికలలో అధిక శాతం మంది కంటి సమస్యలు, వినికిడి సమస్యలతో బాధ పడుతున్నట్లు వైద్యులు గుర్తించారు.

గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు. కాగా మంగళవారం 200 మందికి దంత పరీక్షలు, 250 మందికి కంటి వైద్య పరీక్షలు, 220 మంరికి స్త్రీ సంబంధిత పరీక్షలు, 200 మందికి సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగు దేశం నాయుకులు వై.వి.వి.ప్రసాద్, బి.శ్రీనివాస్, డి.సురేష్, ఎమ్.విజయ్, బి.వరలక్ష్మి ట్రస్ట్ నిర్వాహకులు పి.వి.రామారెడ్డి, శంకరావు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానంలో శ్రావణలక్ష్మి పూజలు



విశాఖపట్నం : శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో 'శ్రావణమాసం' సందర్భంగా శ్రీ లక్ష్మి పూజలు ప్రారంభించి గురువారం 12వరోజుకు చేరినవి. గత 13 సంవత్సరాలుగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వ హించే ఈ లక్ష్మి పూజలను నిర్వహించుట జరుగుచున్నది. వేద మంత్రముల మధ్య నాదస్వర సుస్వరాలు మధ్య శ్రీ లక్ష్మి పూజలు ప్రారంభించారు. 122మంది ఉభయ దాతలు స్వయంగా పాల్గొన్నారు. రెండు బ్యాచ్‌ల భక్తులకు ఎక్స్ ఛైర్మన్ వంకాయల సన్యాసిరాజు డ్రా ద్వారా ఒక్కరికి ఆలయ ఉపకలెక్టర్ & కార్యనిర్వహణా ధికారిణి వారి చేతుల మీదుగా శ్రీ లక్ష్మిదేవి వెండి ప్రతిమ బహుకరించుట జరిగి నది. ఈ పూజకు కావలసిన పూజా సామగ్రి దేవస్థానం వారే సమ కూర్చుదురు. పూజ రుసుము రూ.400/-లు.

**స్వర్ణాభరణ అలంకరణలో శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారు**

నేడు శ్రావణ శుక్రవారం అగుటచే శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి స్వర్ణాభరణ అలంకరణలో భక్తులకు ఉదయం 8గంటల నుండి సాయంత్రం 5.30 ని.ల వరకు దర్శనమిచ్చెదరు.

## రేపు కేంద్ర సమాచార కమిషనర్ 'మాడభూషి శ్రీధర్ ఆచార్యులు' రాక

### విశాఖపట్నంలో సమాచార హక్కు పై రాష్ట్ర స్థాయి శిక్షణ

విశాఖపట్నం : పబ్లిక్ ఫోరం ఆధ్వర్యంలో శనివారం జిల్లా ప్రజా పరిషత్ సమావేశం హాలులో ఆర్టీఐ చట్టం క్రియాశీల కార్యకర్తలకు రాష్ట్ర స్థాయిలో జరగనున్న ఒక రోజు శిక్షణా కార్యక్రమానికి కేంద్ర సమాచార కమిషనర్ ప్రొఫసర్ మాడభూషి శ్రీధర్ ఆచార్యులు హాజరు కానున్నారు. ప్రభుత్వ వ్యవస్థల్లో పారదర్శకత, జవాబుదారీతనం నెలకొల్పడానికి దోహదపడు విధంగా అనేక తీర్పులు ఇచ్చి దేశంలో సంచలనాత్మక కమిషనర్‌గా ఆయన పేరొందారు. అదే విధంగా గత నెలలో కేంద్ర ప్రభుత్వం ఆర్టీఐ చట్టానికి సవరణలు తలపెట్టడాన్ని కూడా శ్రీధర్ ఆచార్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలో ఆయన రాక ప్రాధాన్యత సంతరించుకుంది. గోప్యత హక్కు, తీర్పులు- సమాచార హక్కు, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో సమాచార హక్కు చట్టం అమలు తీరుతెన్నులు, విజయాలు, దరఖాస్తుదారుల ఇబ్బందులు, ప్రభుత్వ ఉత్తర్వులు, సమాచార హక్కు కమిషన్ల తీర్పులు, ఆర్టీఐ చట్టం సెక్షన్ 8, 11, ఆర్టీఐ క్రియాశీల కార్యకర్తల భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక మొదలగు అంశాలపై శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణా కార్యక్రమం జరుగుతుందని పబ్లిక్ ఫోరం రాష్ట్ర కో-ఆర్డినేటర్ కాండ్రేగుల వెంకటరమణ తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్రంలోని (13 జిల్లాల నుంచి క్రియాశీల సమాచార హక్కు కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులంతా హాజరుకావచ్చన్నార. శిక్షణకు హాజరు కాదలచిన వారు 92471 66511 మొబైల్ నెంబర్‌ను సంప్రదించాలని వెంకటరమణ తెలిపారు.

## ఘనంగా నిర్వహించిన ప్రపంచ జానపద దినోత్సవం

భీమునిపట్నం : ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా తగరపువలస జంక్షన్ లో ఉత్తరాంధ్ర కళాకారుల జానపద ఆవిర్భావసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ మంత్రి ఆర్.ఎస్.డి.పి అప్పల నర్సింహరాజు విచ్చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జానపద కళలను కాపాడుకోవడానికి కళాకారు లను మరింత ప్రోత్సహించాలని అన్నారు. వారికి కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, గృహవసతి,పెన్షన్లు తదితర అంశాలు కల్పిం చాలని అన్నారు. వైకాపా నాయకులు అక్క రమాని వెంకటరావు మాట్లాడుతూ జానపద నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

జానపద కళాకారులు ఉదయభాస్కర్, రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర దళిత నాయకులు భాగం గోపాలరావు, సిపిఎం పార్టీ నాయకులు ఆర్.ఎస్.ఎన్ మూర్తి, జానపద కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఎమ్మెల్యే కప్ పోటీలు ప్రారంభం

### ఏర్పాట్లును పరిశీలించిన కమిటీ ఛైర్మన్



అనకాపల్లి : పట్టణంలో శుక్రవారం నుండి స్థానిక ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియం లో రాష్ట్ర స్థాయి నాల్గోవా బాలికల హ్యాండ్ బాల్ పోటీలు ప్రారంభం అవుతాయి ఈ పోటీల ఆర్గనైజింగ్ చైర్మన్ మళ్ళ సురేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 24-08-2018 నుండి 26 -08-2018 వరుకు మూడు రోజుల పాటు ఈ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఈ పోటీలను ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ జీవీఎంసీ ప్రధాన కమిషనర్ శ్రీ హరి నారాయణ గారు తో కలిసి ప్రారంభిస్తారు అని అన్నారు. ఈ పోటీలకు 13 జిల్లాల నుండి 13 బాలికల జట్లు తలపడనున్నాయి అని, అంతే కాకుండా పోటీలకు 20 మంది న్యాయ నిర్ణేతలు (రిఫరీ) వస్తారు అని అన్నారు. ఇప్పటికే స్టేడియంను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. క్రీడాకారులకు, అతిధులకు వసతి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పెద్ద ఎత్తున క్రీడా అభిమానులు, క్రీడాకారులు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేసారు. ముఖ్య అతిథులుగా ఆర్డీవో సూర్య కళ, జోనల్ కమి షనర్ రాము తదితరులు పాల్గొంటారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కొణతాల వెంకటరావు, సభ్యులు గోవింద, ప్రసాద్, వ్యాయామ ఉపధ్యాయుల పైసా మాస్టర్, ఎస్‌వి నరసింహం, జనార్ధన్, ఇతరులు పాల్గొన్నారు.

## రక్తహీనత నుండి కాపాడుకోవడానికి ఐఎఫ్ఎ మాత్రలు వేసుకోవాలి




అచ్యుతాపురం : ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు ప్రతి ఆరునెలలకు ఒకసారి 'అల్బండజోల్' మాత్ర తీసుకోవడం వలన రక్తహీనత నుండి కాపాడుకోవచ్చునని స్థానిక పిహెచ్‌సి వైద్యాధికారిని కనకమహాలక్ష్మి అన్నారు. గురువారం మండలంలో గల చోడపల్లి, వాడపాలెం గ్రామాలలో పిహెచ్‌సి సిబ్బంది ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరంలో పాల్గొన్న వైద్యాధికారిని వ్యక్తిగత పరిశుభ్రతపై నులిపురుగులు వలన కలిగే నష్టాల ప్రమాదంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే నీటి నిలువలు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో గ్రామ నాయకులు వంకా కృష్ణ, కార్యదర్శి మోహిని, ఆరోగ్య పర్యవేక్షకులు హరికృష్ణ, ఆరోగ్య సహాయకులు లండా అప్పలకొండ, అప్పారావు, ఎఎన్ఎం అనూరాధ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

**రక్షణ మంత్రిత్వ శాఖ**

**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**

**(టెలిఫోన్: 0891 2816491, 6700 ఫ్యాక్స్: 0891 2816731)**

**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం. **హెచ్‌ఆర్‌టి/8380/18-19/ఎస్‌టిసిడబ్ల్యూ-10**

1. ఎన్‌డి(వి) పర్సనల్‌కై సీఫేరర్స్ (ఎస్‌టిసిడబ్ల్యూ-10) కొరకు "శిక్షణ సర్టిఫికేషన్ మరియు వాచ్ కీపింగ్ ప్రమాణములపై శిక్షణ నిర్వహించేందుకు ఇ-ప్రొక్యూర్ మెంటు ద్వారా డిజిటల్‌గా సీలు చేసిన టెండర్లు కోరుచున్నారు.

2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: **www.def-proc.gov.in** నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 15,000/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.

3. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌హెచ్‌ఆర్‌టిడి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి **25 ఆగస్టు 18 (1830 గం.లు)** లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**డిజిఎమ్ (హెచ్‌ఆర్)**

**davp 10702/11/0086/1819**


# విజయభాను

## సంపాదకీయం

### మైత్రికి పునాది

పాక్ నూతన ప్రధానిగా పదవీబాధ్యతలు చేపట్టిన ఇమ్రాన్‌ఖాన్ ప్రమాణ స్వీకారోత్సవానికి అతిథిగా హాజరైన మాజీ క్రికెటర్, పంజాబ్ మంత్రి నవజ్యోత్ సింగ్ సిద్ధూ పర్యటనను వివాదం చేయటం అసంబద్ధం. ఇరుదేశాల మధ్య సుహృద్భావ సంబంధాలను కోరుకునే వారెవరూ అం దివచ్చిన సోదర, స్నేహ సంబంధాలను కాదనలేరు. సిద్ధూ పర్యటనను కూడా ఆ కోవలోనే చూడాలి. కానీ ప్రతి విషయానికి రంగు పులిమి రాజకీయ ప్రయోజనాలు, ఓట్లు రాల్చుకోవాల నుకునే వారికివేమీ పట్టవు. అలాంటి వారికి గత చరిత్ర, అనుభవాలూ గుర్తుకురావు. కావాలని వివాదం చేయాలనుకున్న వారికి కాళ్లల్లో కట్టె పెట్టడమే తెలుస్తుంది. దీర్ఘకాలిక ప్రయోజనాలు, వర్తమాన పరిస్థితుల నేపథ్యాలు సౌకర్యంగా మర్చిపోతారు. అందరూ ఊహించిన విధంగానే పాక్ ఎన్నికల్లో అతిపెద్ద పార్టీగా ఇమ్రాన్ పార్టీ గెలిచి అధికారం చేపట్టడం ఖాయమైపోయిన వెంటనే తాను భారత్‌తో స్నేహసబంధాలకు ప్రాధాన్యం ఇస్తానని ప్రకటించారు. తన ప్రమాణస్వీకారోత్సవానికి భారత్ నుంచి తన చిరకాలపు క్రికెట్ మిత్రులు గవాస్కర్, కపిల్‌దేవ్, సిద్ధూ, ప్రధాని మోదీని ఆహ్వానించారు. కారణాలేవైనా సిద్ధూ మాత్రమే హాజరై గౌరవ మర్యాదలను పొందారు. ఆ సందర్భంగా ప్రోటోకాల్‌ను కాదని మొదటి వరుసలో సిద్ధూకు కూర్చునే సీటు పాక్ ప్రభుత్వం కేటాయించింది. ఇది ఆయనకు, భారత్‌కు దక్కిన గౌరవంగానే పరిగణించాలి. కూర్చునే సందర్భంలో పాక్ సైన్యాధికారిని ఆయన సాదరంగా ఆలింగనం చేసుకున్నారు. ఇది ప్రేమపూర్వక స్పందనగానే చూడాలి. కానీ కొందరు నేతలు దీన్ని చిలువలు పలువలు చేస్తున్నారు. ఆలింగనంపై విపరీత అర్థాలు తీస్తూ దేశద్రోహం అనేదాకా పోవటం ఆశ్చర్యకరం. సరిహద్దు దేశాలుగా ఉన్న ఏ రెండు దేశాలమధ్యనైనా వివాదాలు, వైరుధ్యాలుండటం సహజం. దాయాది దేశాలుగా పాక్, భారత్‌ల మధ్య ఉన్న వైరుధ్యాల్లో పాక్ పాత్రనే ఎక్కువన్నది నిజమే. అయినా అందివచ్చిన ప్రతి అవకాశాన్నీ ఆశావహ దృక్పథంతో చూసి వినియోగించుకోవాలి. గత ప్రభుత్వాలూ, అధినేతలు ఎలా ఉన్నా, ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సం బంధాలు ఎంతగా క్షీణించినా వర్తమాన పరిస్థితిని ఆశావాహ దృక్పథంతోనే ఆహ్వానించాలి. ఈ క్రమంలోనే పాకిస్థాన్‌తో సంబంధ బాంధవ్యాలకు భారత్ వైపు నుంచి చొరవ చూపెట్టిన సందర్భాలు అనేకం. తొలి ఎన్డీయే ప్రభుత్వ ప్రధానిగా వాజపేయి లాహోర్‌కు బస్సుపై వెళ్తాననటం ఆశ్చర్యానందాలకు గురిచేసింది. సరి హద్దు చొరబాట్లు, నిత్య కాల్పుల ఉల్లంఘనలు జరుగుతున్న కాలంలో కూడా వ్యక్తిగతంగా ఇం తటి సాహసోపేత నిర్ణయం తీసుకోవటం పట్ల అప్పుడు సర్వత్రా హర్షం వ్యక్తమైంది. వాజపేయి సాహసోపేత చర్యను దేశం కొనియాడింది. అంతేకాదు నరేంద్ర మోదీ కూడా అఫ్ఘనిస్థాన్ పర్యటనలో ఉండి అకస్మాత్తుగా పాకిస్థాన్‌కు వెళ్లడం పెద్ద సంచలనమే అయ్యింది. ఎందుకంటే పాక్ పర్యటన ఆయన షెడ్యూల్‌లో లేదు. కానీ పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ జన్మదినాన్ని పురస్కరించుకొని, ఆయన ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. నిజానికి ఇటువంటి సౌహార్ద్ర చర్యలే నేత ల మధ్య విశ్వాసాన్ని పాదుకొల్పుతాయి. అప నమ్మకాలను పారదోలుతాయి. ఆ అర్థంలోనే మోదీ చర్యను దేశం యావత్తూ హృదయపూర్వకంగా ఆహ్వానించింది. ఇప్పుడు సిద్ధూ పర్యటనను, అక్కడ చోటుచేసుకున్న ఘటనలను తిరస్కార చూపుతో చూస్తున్నవారు వాజపేయి, మోదీ చర్యలను తప్పు పట్టగలరని అనుకోలేం. అలా ఎవరన్నా అది హ్రస్వదృష్టే తప్ప మరొకటి కాదు. భుట్టో తదనంతర కాలం నుంచి పాక్ ప్రధానులుగా వచ్చిన వారంతా ప్రజాస్వామ్యానికి ప్రతీకగా కాకుండా మిలిటరీ శక్తుల చేతిలో కీలుబొమ్మలు గానే వ్యవహరించారన్నది వాస్తవం. జియా ఉల్ హక్, ముషరాఫ్ తదితరులంతా మిలిటరీ ప్రతినిధులుగానే రాజ్యాధికారాన్ని చేపట్టి ప్రజలకు దూరమయ్యారు. నవాజ్ షరీఫ్ రాజకీయనేతగా అధికార పగ్గాలు చేపట్టినా ఆయన మంత్రివర్గ సమావేశం ఎప్పు డు జరిగినా అందులో పాక్ సైన్యాధిపతి తప్పక ఉండేవారు. అంటే పాక్‌లో ప్రభుత్వాలేవైనా వాటిని సైన్యమే నడిపిస్తుందన్నది ప్రపంచానికి అర్థమైపోయింది. ప్రస్తు త పాక్ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ కూడా సుదీర్ఘకాలంగా రాజకీయాల్లో ఉన్నా ఆయన ఎప్పుడూ సైన్యాన్ని ఒక భుజంపై మోస్తూనే ఉన్నారు. పాక్ సమాజ ప్రత్యేక పరిస్థితులు, పరిమితులు ఎన్ని ఉన్నా వృత్తి రాజకీయాలకు అతీతమైన ఒక వ్యక్తి అధికారం చేపట్టి, స్నేహ హస్తా లు చాస్తున్నప్పుడు దాన్ని అనుమానంగా చూడాల్సిన అగత్యం లేదు.

# పాక్ అధ్యక్ష ఎన్నిక రసవత్తరం!



ఇస్లామాబాద్: పాకిస్తాన్ అధ్యక్షుడి ఎన్నికలో ఇమ్రాన్ ఖాన్ పార్టీ పాకిస్తాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ (పీటీఐ)తో ఉమ్మడిగా తలపడాలని పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ (పీపీపీ), పాకిస్తాన్ ముస్లిం లీగ్‌నవాజ్ (పీఎంఎల్ఎన్) నిర్ణయిం చాయి. సెప్టెంబర్ 4న జరిగే ఈ ఎన్నికలో ఉమ్మడి అభ్యర్థిని బరిలో దింపాలని రెండు పార్టీలు నిర్ణయం తీసుకున్నట్లు పాక్ మీడియా వెల్లడి ంచింది. ముర్రేలో ఆగస్టు 25న జరిగే ప్రతిపక్ష పార్టీల సమావేశంలో అభ్యర్థిని ప్రకటి ంచనున్నట్లు తెలిసింది. ఆ సమావేశానికి పీఎం ఎల్ఎన్ చీఫ్ షాబాజ్ షరీఫ్ అధ్యక్షత వహిం చనున్నారు. తొలుత ఇత్‌జాజ్ అహసన్‌ను పీపీపీ అభ్యర్థిగా నిర్ణయిం చగా.. ప్రతిపక్షాలను సంప్రదించకుండా ప్రకటించారంటూ పీఎం ఎల్ఎన్ తిరస్కరించింది.

ప్రస్తుతం జైల్లో ఉన్న మాజీ ప్రధాని, పీఎంఎల్ఎన్ నేత నవాజ్ షరీఫ్, ఆయన భార్య కుల్సుమ్‌కు వ్యతిరేకంగా అహసన్ వ్యాఖ్యలు చేశారంటూ అభ్యంతరం వ్యక్తం చేసింది. కాగా, ప్రతిపక్ష పార్టీలు ఉమ్మడి అభ్యర్థిని బరిలో దింపితే ఎన్నిక రసవత్తరంగా మారుతుందని.. పీటీఐ, ప్రతిపక్షాల మధ్య 810 ఓట్ల తేడానే ఉంటుందని సీనియర్ పీఎంఎల్ఎన్ నేత అన్నారు. పీటీఐ ఇప్పటికే ప్రముఖ డెంటిస్ట్ అరీఫ్ అల్వీ (69)ని తమ అభ్యర్థిగా ప్రకటించింది. ప్రస్తుత అధ్యక్షుడు మమ్నూన్ హుస్సేన్ పదవీకాలం సెప్టెంబర్ 9న ముగియనుంది. పరోక్ష పద్ధతిలో జరిగే పాక్ అధ్యక్షుడి ఎన్నికలో పార్లమెంటు, నాలుగు రాష్ట్రాల అసెంబ్లీల సభ్యులు పాల్గొంటారు.


# అన్నకు 2వేల కోట్ల ఆస్తులు అమ్మేసిన తమ్ముడు



ముంబై : రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ.. తన తమ్ముడు రిలయన్స్ కమ్యూనికేషన్ ఆస్తులను ఇతరుల చేతుల్లోకి వెళ్లనీయకుండా తానే దక్కించుకుంటున్నారు. ఈ క్రమంలో అప్పుల్లో కొట్టుమిట్టాడుతున్న అనిల్ అంబానీ.. ప్రణాళిక ప్రకారం మీడియా కన్వెర్జెన్స్‌నోడ్స్(ఎంసీఎన్)ను, సంబంధిత మౌలిక సదుపాయాలను తన అన్న కంపెనీ రిలయన్స్ జియో ఇన్ఫోకామ్‌కు అమ్మేసినట్టు ప్రకటించారు. వీటి విలువ 2000 వేల కోట్ల రూపాయలు. మొత్తం రూ.2000కోట్ల విలువైన ఆస్తులను ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ జియోకు అమ్మే ప్రక్రియ పూర్తయినట్లు అనిల్ అంబానీ గురువారం వెల్లడించారు. 248 నోడ్స్ దాదాపు 5మిలియన్ల చదరపు అడుగుల ప్రాంతంలో విస్తరించి ఉన్నాయి. వీటిని టెలికాం మౌలిక వసతుల కోసం ఉప యోగిస్తున్నారు.

వీటన్నింటినీ ప్రస్తుతం జియోకు బదిలీ చేసినట్లు ఆర్‌కామ్ ఓ ప్రకటనలో తెలిపింది. ఈ నెల మొదట్లో కూడా తన రూ.250 బిలియన్ (రూ.25000 కోట్ల) ఆస్తుల అమ్మకపు ప్రణాళిక ప్రక్రియ నడుస్తుందని ఆర్‌కామ్ వెల్లడించిన సంగతి తెలిసిందే.

# విదర్భ, మరాఠ్వాడాలను కుదిపేస్తున్న భారీ వర్షాలు



ముంబై : గత రెండు రోజులుగా విదర్భ, మరాఠ్వాడ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు 11 మంది చనిపోయారు. వర్షాల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా జన జీవనం అస్తవ్యస్తమైంది. గడచిన రెండు రోజుల్లో మరాఠ్వాడలోని నాందేడ్ జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదైంది. రాష్ట్ర వ్యాప్తంగా సరాసరి 91 శాతం వర్షపాతం నమోదైందని వాతావరణ శాఖ పేర్కొంది. ఇప్పటికే పంటలు, విత్తనాలు, ఎరువుల కోసం చేసిన అప్పులు తీర్చే మార్గం లేక వేలాది మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఇక భారీ వర్షాలకు పంటలకు నష్టం జరగడంతోపాటు ఇళ్లు కూడా కూలిపోవడంతో చాలామంది నిరాశ్రయులయ్యారు.

ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు మృత్యువాత..

మంగళవారం భండార జిల్లాలో భారీ వర్షానికి ఇల్లు కూలి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. ఇదే జిల్లాలో కోండి గ్రామంలో నాలా పొంగిపొర్లి పారడంతో దీనికి ఆనుకుని ఉన్న బస్తీ నీటిలో కొట్టుకుపోవడంతో ఆరుగురు దుర్మరణం చెందారు. మృతులంతా రాత్రి నిద్రలో ఉండగా ఈ ఘటన చోటుచేసుకుంది. దీంతో ప్రాణ నష్టం ఎక్కువ జరిగింది. భండార జిల్లాలో నాలాలు పొంగిపొర్లడంతో ఇక్కడుంటున్న వందలాది పేద కుటుంబాలను, ఎడ్లు, ఆవులు, గేదెలు, మేకలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ జిల్లాలో బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు 113 మి.మీ. వర్షపాతం నమోదైంది.

ఉప్పొంగుతున్న నదులు..

నాగ్‌పూర్ జిల్లాలో వరదలు రావడంతో ఓ వ్యక్తి నీటిలో కొట్టుకుపోయాడు. నాగ్‌పూర్ సిటీలో వచ్చిన వరదలకు ఓ చిన్న పిల్లాడు నీటిలో పడి గల్లంతయ్యాడు. నాందేడ్‌లో వరదలకు నలుగురు గల్లంతయ్యారు.

# ఏషియన్ గేమ్స్: 15 ఏళ్ల సిల్వర్ విహాన్




జకర్తా: ఇండోనేషియాలో జరుగుతున్న 18వ ఆసియా క్రీడల్లో భారత క్రీడాకారులు సత్తాచాటుతున్నారు. ముఖ్యంగా షుటర్లు పతకాల పంట పండిస్తున్నారు. పురుషుల డబుల్ ట్రాప్ ఈవెంట్‌లో 15 ఏళ్ల యువ సంచలనం శార్దూల్ విహాన్ రజత పతకం సాధించాడు. దీంతో నాలుగు స్వర్ణాలు, మూడు రజతాలు, పది కాంస్య పతకాలు సాధించిన భారత్.. మొత్తం 17 పతకాలతో తొమ్మిదో స్థానంలో కొనసాగుతోంది. 50 మీటర్ల బటర్‌ఫ్లై (స్విమ్మింగ్) విభాగంలో విర్ధ్వాల్ ఖడే ఫైనల్‌కు అర్హత సాధించాడు. అతడు 24.09 సెకన్లలోనే ఫీట్‌ను పూర్తి చేసి జాతీయ రికార్డును నెలకొల్పాడు మరోవైపు ఆర్చరీలో తీవ్ర నిరాశే ఎదురైంది. ఎన్నో అంచనాల మధ్య ఆసియా క్రీడల బరిలోకి దిగిన దీపికా కుమారి ప్రీక్వార్టర్స్ ఫైనల్స్‌లోనే వెనుదిరిగారు.

## కవి సమయం

### ఆనందం

ఎవరైనా ఇష్టపడి కొనసాగించే వ్యాపకం
సామూహిక సంతోష మార్గమే ఆనందం
వ్యక్తి సంతోషమే సమాజ సౌఖ్యానికి ప్రేరణ
జీవితంలో ఆనందం ఒక దివ్యౌషధం
అందరి పెదవులపై ఆనంద పుష్పాలు
మనసులలో ఆహ్లాదం, శాంతి సౌఖ్యాలు
ఆనంద సిరుల నాట్యం అనుభవం
అందరి మేలు కోరని, సార్వజనీనం కాని
ఆనందం వ్యర్థం, అనర్థం
ఆశాభావ పూరితమైన మహత్వ పూర్వమైన
ఇంద్రియానుభవం చక్కని ఆనందానుభవం
శాంతికి, ప్రగతికి కారణహేతువైన
ఆనందం అందరీ హర్షించే వరం

...కవితా రచన
సి.ప్రతాప్
సెల్ నెం: 9136827102

## పంచాంగం

మాసం : శ్రావణ ; తిథి : త్రయోదశి మ.12.16; ఉత్తరాషాడ ఉ.7.35; మ.వ.12.00ల 1.47.

శుక్రవారం 24-08-2018

**a మేషం** : దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. ఉపాధ్యాయులకు యాజమాన్యం ఒత్తిడి అధికం. ప్రముఖుల సహ కారంతో ఒక వ్యవహారం సానుకూలమవుతుంది. ముఖ్యుల కోసం షాపింగ్ చేస్తారు. వృత్తులు వారికి సామాన్యం.

**b వృషభం** : నిరుద్యోగులు, వృత్తులు, ప్రింటింగ్ రంగాల వారికి ఆశాజనకం. మీ శ్రీమతి వైఖరి ఆగ్రహం కలిగిస్తుంది. మీ సోదరుల తీరు మీకెంతో మనస్తాపం కలిగిస్తుంది. ఆకస్మికంగా ప్రయాణం చేయవలసి వస్తుంది. ఆత్మీయులకు, చిన్నారులకు విలువైన కానుకలందిస్తారు. వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్సలు పూర్తి చేస్తారు.

**c మిథునం** : కొంతమంది మీ వ్యాఖ్యలను అపార్థం చేసుకుంటారు. ఎంతో శ్రమించిన మీదట గాని అనుకున్న పనులు పూర్తి కావు. స్త్రీలు అభిప్రాయాలకు ఆమోదం లభించదు. నిరుద్యోగులకు బోనస్ ప్రకటనల పట్ల అప్రమత్తత చాలా అవసరం.

**d కర్కాటకం** : విద్యార్థులు ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులెదుర్కోవలసి వస్తుంది. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి అన్ని విధాలా యోగదాయకమైన కాలం. రాజకీయ నాయకులు తరచూ సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. పండ్లు, పూల, కొబ్బరి వ్యాపారులకు అనుకూలమైన కాలం.

**e సింహం** : ఒక వ్యవహారం నిమిత్తం ప్లీడర్లతో సంప్రదింపులు జరుపుతారు. ఉద్యోగంలో శ్రమకు నైపుణ్యతకు మంచి గుర్తింపు లభిస్తుంది. పత్రిక, ప్రైవేటు సంస్థలలోని వారికి మార్పులు అనుకూలిస్తాయి. కుటుంబీకుల మధ్య ఆసక్తిరకమైన విషయాలు చర్చకు వస్తాయి. అనుకున్న పనులు కాస్త ఆలస్యమైనా కంగారు పడకండి.

**f కన్య** : భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. స్త్రీలతో సంభాషించేటపుడు ఓర్పు, సంయమనం పాటించండి. బ్యాంకింగ్ వ్యవహారాలలో మెళకువ అవసరం.

**g తుల** : మీ కావలసిన వస్తువులు లేక పత్రాలు కనిపించకుండా పోయే ఆస్కారం ఉంది. స్త్రీలకు ఆరోగ్యంలో చికాకులు తప్పవు మెళకువ వహించండి. మీ వ్యక్తిగత భావాలకు మంచి స్ఫురణ లభిస్తుంది. ఫాన్సీ, కిళ్ళీ, కిరాణా రంగాలలో వారికి అనుకూలం. ఐరన్, సిమెంటు, కలప, ఇనుము, ఇసుక, ఇటుక వ్యాపారస్తులకు లాభదాయకం.

**h వృశ్చికం** : నిరుద్యోగులకు బోగస్ ప్రకటనల పట్ల అప్రమత్తత అవసరం. సాంఘిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఒక ప్రకటన మీకు ఎంతో ఆందోళన కలిగిస్తుంది. క్రీడల పట్ల ఆసక్తి పెరుగును. మీ శ్రమకుతగిన ప్రతిఫలం కానవస్తుంది. ఉద్యోగస్తులకు అధికారులతో అవగాహన లోపం, తోటివారి సహకారం లభిస్తుంది.

**i ధనుస్సు** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాలకు ప్రోత్సాహం లభిస్తుంది. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. కొత్త ఆదాయ మార్గాలు అన్వేషిస్తారు. విలువైన వస్తువులపై దృష్టి సారిస్తారు.


**j మకరం** : దేవాలయ, విద్యాసంస్థలకు దాన ధర్మాలు చేయుట వలన మీ కీర్తి ప్రతిష్ఠలు ఇనుమడిస్తాయి. ప్రముఖులకు కానుకలు, శుభా కాంక్షలందించి వారిని ప్రసన్నం చేసుకుంటారు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. విద్యార్థులకు నిరుత్సాహం కానవస్తుంది. వాహనం నడుపునపుడు మెలకువ, ఏకాగ్రత చాలా అవసరం.

**k కుంభం** : ఆర్థిక పరిస్థితి ప్రోత్సహకరంగా ఉంటుంది. షేర్ వ్యాపారస్తులకు ప్రోత్సాహం కానవచ్చును. పదవీ స్వీకారాలకు, వృత్తివ్యాపారాల్లో కొత్త వ్యూహాలు అమలుకు అనుకూలమైన రోజు. వ్యవసాయ, ఎగుమతి, దిగుమతులు లాభిస్తాయి. ఒక కార్యం నిమిత్తం దూర ప్రయాణం చేయవలసివస్తుంది. పాత రుణాలు తీరుస్తారు.

**L మీనం** : పాత మిత్రుల కలయిక సంతృప్తినిస్తుంది. తలపెట్టిన పనులలో విఘ్నాలు, చీటికి మాటికి అసహనం ఎదుర్కొంటారు. మీ జీవిత భాగస్వామి సలహా పాటిస్తారు. వస్త్రాలు, విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. దైవ కార్యక్రమాలలో పాల్గొంటారు. కొన్ని విలువైన వస్తువులు అనుకోకుండా కొనుగోలు చేస్తారు.

# శ్రీరామచంద్రుడు.. సాక్షాత్తు దేవుడే!

## సంకీర్తన



రాముడు చెడ్డవాడంటూ ఇటీవల కాలంలో కొందరు కొన్ని వితండవాదాలు లేవదీస్తున్నారు. రాముడే కాదు లక్ష్మణుడూ అలాంటివాడేనని కూడా దబాయిస్తున్నారు. రాముడు మంచివాడైతే సీతాదేవిని అడవులెకందుకు పంపించాడని ప్రశ్నకూడా వేస్తున్నారు. వాటన్నిటికీ సమాధానమే ఈ ప్రయత్నం. వాల్మీకిని రామాయణం రాయమని ప్రోత్సహించడానికి వస్తాడు నారదుడు. పంపా తీరంలోని వనంలో హనుమంతుడినిచూసి, ఆయన మాటపై గౌరవంవుంచి, సుగ్రీవుడితో స్నేహంచేసాడు రాముడు. తనకథ, సీత వృత్తాంతం మొత్తం ఆయనకు చెప్పాడు. చెప్పిన తర్వాత, సుగ్రీవుడు రాముడితో అగ్ని సాక్షిగా స్నేహితులయ్యారు. రాముడు వానరుడితో స్నేహం చేశాడంటే అది అతడి సౌశీల్యాతిశయం గురించి చెప్పడమే. గుహుడు హీన జాతి వాడైనా, పురుషుడైనందున అతనితో స్నేహం చేసినందువల్ల రాముడి సౌశీల్యం చెప్పడం జరిగింది. హీన స్త్రీ అయిన శబరితో స్నేహం చేయడంవల్ల రాముడు మిక్కిలి సౌశీల్య వంతుడయ్యాడు. వానరుడైన సుగ్రీవుడితో స్నేహమంటే మీదుమిక్కిలి సౌశీల్యం చూపడం జరిగింది. శ్రీరామ చంద్రుడు ప్రశస్తమైన ధర్మజ్ఞానం గలవాడు. చేసిన ప్రతిజ్ఞ తప్పనివాడు. దానధర్మాలు, స్వాశ్రీతరక్షణ వల్ల లభించి నయశస్సు, శత్రువులను అణచినందున వచ్చిన కీర్తిగలవాడు. సర్వజ్ఞుడు. బ్రహ్మజ్ఞాన సంపన్నుడు. ఆత్మతత్వం ఎరిగినవాడు. విష్ణువుతో సమానుడు. లోకాలను పాలించ సమర్థుడు. ప్రాణికోటిని రక్షించాలన్న కోరికున్న వాడు. ధర్మాన్ని తానాచరిస్తూ, ఇతరులతో ఆచరిం పచేసేవాడు. అలా వచ్చిన నారదుడిని, గుణవంతుడు, అతివీర్యవం తుడు, ధర్మజ్ఞుడు, కృతజ్ఞుడు, సత్యశీలుడు, సమర్థుడు, నిశ్చలసంకల్పుడు, సదాచార సంపన్నుడు, సమస్త ప్రాణులకు మేలు చేయాలన్న కోరి కున్నవాడు, విద్వాంసుడు, ప్రియదర్శ నుడు, ఆత్మ వంతుడు, కోపాన్ని స్వాధీనంలో వుంచుకున్న వాడు, ఆశ్చర్యకరమైన కాంతిగల వాడు, అసూయ లేనివాడు, రణరంగంలో దేవదానవులను గడ-గడలాడించ గలవాడు ఎవరైనా వున్నారా ఈ భూలోకంలో? అని పదహారు ప్రశ్నలు వేస్తాడు వాల్మీకి. నారదుడు ఆ ప్రశ్నలకు సమాధానం చెప్తాడు. బాల్యంలోనే శ్రీరాముడు గుహుడు లాంటి (నీచ) జాతి వారితో సహవాసం చేయడంతో, ఆయన గుణ వంతుడు అయ్యాడు. తాటకాది రాక్షసులను చంపి వీర్యవంతుడు అయ్యాడు. గురువాజ్ఞ మీరక పోవడం-జనకాజ్ఞ జవదాటక పోవడం-పరశు రాముడిని చంపక పోవడం లాంటివి ఆయన ధర్మజ్ఞుడు అని తెలుపుతాయి. అయోధ్య కాండ వృత్తాంతమంతా శ్రీరాముడిని సత్యవాది గా-దృఢవ్రతుడిగా - సచ్చరిత్రుడుగా తెలుపుతుంది. విభీషణ శర ణాగతి ద్వారా రాముడి ఆత్మవంతుడి లక్షణాన్ని బయటపెడుతుంది. ఇంద్రజిత్తుపై కోపించక పోవడం, చేజిక్కిన రావణుడిని విడిచిపెట్టడం, రాముడి జితక్రోధత్వాన్ని తెలుపుతుంది. విరోధైన రావణుడిని మెచ్చు కోవడమంటే రాముడికి అసూయలేదనే కదా. ఇలానే రాముడు కాంతియుక్తుడనీ-భయం కరుడనీ పలు సందర్భాల్లో అర్థమవుతుంది.

వాల్మీకి శ్లాఘించిన గుణాలు అసమానమైనవి. ఒక్కో గుణంలో అంతర్లీనంగా ఇంకొన్ని వుండడంతో అవి అనేకమయ్యాయి.

మనుష్యమాత్రులందు ఇవి కనపడవు. ఇట్టి సుగుణ సంపత్తికలవాడు, ఇక్ష్వాకుల మహారాజు వంశంలో, రామా రామా రామా, అని లోకులు పొగిడే రామచంద్రమూర్తి అనే పేరుగలాయన మాత్రమే. అతివీర్యవంతుడాయన. అసమాన మైన-వివిధమైన-విచిత్రమైన శక్తిగలవాడు. సర్వం తెలిసిన వాడు. నీతే ప్రధానం ఆయనకు. పరులకు హితమైన, ప్రియమైన మాటలు చెప్తాడు. శ్రీమంతుడు. ఎవరిపై శత్రు భావం లేకపోయినా, తనను ఆశ్రయించిన వారిని ద్వేషిస్తే, వారిని నాశనం చేసే వాడు. ఎత్తైన మూపురాలున్నవాడు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# తగరపువలస డివిజన్‌లో గ్రామదర్శిని



భీమునిపట్నం : తగరపువలస డివిజన్ లో గ్రామ దర్శిని కార్యక్రమంలో గంటా ప్రతినిది చిక్కాల విజయ్ బాబు, డివిల్డివి చైర్మన్ గాడు వెంకటప్పడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా సఫలమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తగరపువలస డివిజన్ ప్రెసిడెంట్ కొప్పల రమేష్,భీమిలి డివిజన్ ప్రెసిడెంట్ గంటా.నూకరాజు, నాయుకులు దేముల్లు, రవ్వ వెంకట్రావు, కొప్పల కృష్ణ, చిలకా నర్సింగరావు, తమ్మిన సూరిబాబు, జోనల్ కమిషనర్ దుర్గా ప్రసాద్, టి.పి.అర్.ఓ.శ్రీనివాస్,అధికారులు మరియు నాయకులు పాల్గొన్నారు.

## 30 గ్రామాల్లో నీటి పథకాలు ఏర్పాటుకు

# ప్రతిపాదనలు

రోలుగుంట : మండలంలో ఇప్పటి వరకూ ఏ విధమైన నీటి పథకాలు లేని 30 గ్రామాల్లో వాటి ఏర్పాటుకు రూ.6.16కోట్లు ప్రతిపాదనలు చేసి ప్రభుత్వానికి పంపినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ మండలశాఖ ఏఈ జి.కరుణ తెలిపారు. ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలో గల మైదాన గిరిజన ప్రాంతాల్లోని 21 పంచాయతీల పరిధిలో కంచుగుమ్మల శివారు భోగాపురం, రత్నంపేట పంచాయతీ శివారు వైబి.పట్నం, శరభవరం పంచాయతీ శివారు గుర్రాలబయలు తదితర 30 గ్రామాలు ఉన్నాయన్నారు. ఇప్పటి వరకూ ఈ గ్రామాలకు బోర్లు ద్వారా తాగునీరు సరఫరా అవుతుందన్నారు. స్థానికులు నీటి పథకాల కోసం ఎన్నో గ్రామసభల్లో అధికారులకు విజ్ఞప్తులు చేశారు. దీంతో ఆయా గ్రామాల్లో నీటి పథకాలు నిర్మించి పైపులైనుల ద్వారా ఇంటింటికి కుళాయి నీరు అందివ్వడానికి చర్యలు చేపడుతున్నట్లు ఆమె వివరించారు.

## రోడ్లు, కాలువల్లో భవన నిర్మాణ వ్యర్థాలు వేస్తే చర్యలు

యలమంచిలి రూరల్ : పట్టణంలో భవననిర్మాణదారులు వ్యర్థాలు, మటిట& పెల్లలు రహదారులు, కాలువలకు అడ్డంగా వేస్తే చర్యలు తీసుకోవాలని యలమంచిలి మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌రాజు అన్నారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పాత ఇళ్లు తొలగించేటప్పుడు వ్యర్థాలను రోడ్డుపక్కనే వేస్తుండటంతో ఆ వీధి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రతీ ఒక్కరూ నిబంధనలు పాటించాలని సూచించారు.

## చిట్టివలస గ్రామ సమస్యలు పరిష్కారంకు

# వైసీపీ మద్దతు

భీమునిపట్నం : తగరపువల స జంక్షన్ లో ప్రగతి పట్టణ అభివృద్ధి సేవ సంఘం ఆద్వర్యం లో ప్రధానమైన సమస్యలపై అధికార ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్షలు చేస్తున్న చిట్టివలస ప్రగతి పట్టణ అభివృద్ధి సంక్షేమ సేవాసంఘం కు మద్దతుగా వై.సి.పి..నాయకులు పాల్గొన్నారు. పట్టణ అధ్యక్షులు అక్రమాని వెంకటరావు మాట్లాడుతూ అధికార ప్రభుత్వం ప్రతి విషయం లో అవినీతి కి పాల్పడుతూ ప్రజల సొమ్ము ని కొంత దుర్వినియోగం చేస్తున్నారని మరికొంత దోచుకుంటున్నారని మీరు ఏ పోరాటం చేసిన వైసీపీ మద్దతు ఉంటాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వై.సి.పి. నాయకులు జగ్గుపల్లి ప్రసాద్, జీరు వెంకటరెడ్డి, జి.వి.రమణ, పందిరి విజయ్, జీరు వేణుగోపాల్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల

# ఫోరం సదస్సు రేపే

భీమునిపట్నం : భీమిలి విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయం లో వినియోగ దారుల ఎదుర్కోను చున్న సమస్య లపై సదస్సు నిర్వహిస్తున్నామని భీమిలి విద్యుత్ కార్యాలయం ఏ.డి. ఇ. ఎ. కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సదస్సు కు భీమిలి, పద్మనాభం మండలాల వినియోగ దారులు శనివారం ఉదయం హాజరు కావాలని ఆయన అన్నారు.

## నాతవరంలో ఘనంగా

# మరిడమ్మతల్లి పండుగ



ఆలయం వద్ద భక్తులు

నాతవరం : నాతవరం మరిడమ్మ తల్లి అమ్మవారి జాతరను గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు భారీ ఎత్తున వచ్చిన మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం సాయంత్రం పండుగ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# పాఠశాల జోన్ బోర్డుల ఏర్పాటు

కొయ్యూరు : రోడ్ల భవనాల శాఖ అధికారులు మన్యంలో హెచ్చరిక బోర్డులతో పాటు పాఠశాల జోన్ బోర్డులను ఏర్పాట్లు చేస్తున్నారు. మండలంలో తోటిలరు నుంచి కొయ్యూరు వరకు ఇలాంటి బోర్డులను ఏర్పాటు చేశారు. గతంలో ఇరుకైన మలుపులు లేదా వంతనలు ముందు బోర్డులను ఏర్పాటు చేశారు.

## రూ.30లక్షలతో నిర్మించిన

# వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవం

నర్సీపట్నం : నర్సీపట్నం మండలం గురందొరపాలెం గ్రామంలో గురువారం గ్రామదర్శిని కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బివి. రమణ హాజరయ్యారు. ముందుగా గ్రామంలోని మూడు లక్షల రూపాయలతో ఏర్పాటుచేసిన తాగునీటి వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని అంగనవాడి భవనం, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని, ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. గ్రామంలో గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఇంకా నాలుగు సిసి రోడ్లు వేయాల్సి ఉందన్నారు. ఈ సందర్భగా జరిగిన సమావేశంలో ప్రత్యేక అధికారి బివి.రమణ మాట్లాడుతూ సిసి రోడ్లను త్వరితగతిలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఎంపిపి సుకల రమణమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అందరికీ చేరాలన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి ఈ గ్రామదర్శిని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

గ్రామస్తులు పింఛన్లు సంబంధించిన దరఖాస్తులను అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జయమాధవి, గురందొరపాలెం ఎంపిటిసి రాయి శివలక్ష్మికుమారి, ఎంఇఒ జి. సాయిశైలజ, మాజీ ఎంపిటిసి రాయి పెదబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



వాటర్ ట్యాంక్‌ను ప్రారంభిస్తున్న ఎంపీపీ

# వార్డుల్లో సమస్యలను తెలుసుకునేందుకే గ్రామదర్శి



5వవార్డు గ్రామదర్శినిలో మాట్లాడుతున్న వైస్ చైర్మన్ సన్యాసిపాత్రుడు

నర్సీపట్నం : వార్డుల్లో సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకే గ్రామదర్శి కార్యక్రమం చేపట్టినట్లు మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసి పాత్రుడు అన్నారు. గురువారం మున్సిపాలిటీలోని 5వ వార్డులో గ్రామదర్శిని కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వార్డుల్లో పర్యటించి సమ స్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ వార్డుల్లో సమస్యలను పరిష్కరిసా మన్నారు. గ్రామదర్శిని కార్య క్రమం ద్వారా వార్డుల్లో సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# కె.జి.బి. పాఠశాల విద్యార్థినీలకు సర్టిఫికెట్లు పంపిణీ



భీమునిపట్నం : ఆదర్స్ హిందీ ప్రేమి మండలి అద్యక్షులు కె.ఎస్.ఆర్. కృష్ణారావు ఆద్వర్యం లో ఆంద్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 146 వ జయంతి పురష్కరించుకొని స్థానిక క్రిష్ణాకాలని లో వున్న కస్తూరిబా గాంధీ బాలికా విద్యా లయం లో ముఖ్య అతిగా విచ్చేసిన గంటా ప్రతినిది చిక్కాల విజయ్ బాబు ముందు గా ఆంద్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దక్షిణ బారత హిందీ ప్రచారసభ నిర్వహించిన హిందీ పరీక్షలో లో ఉత్తీర్ణులైన సుమారు నాలుగువందల మందికి విద్యార్థినిలకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

రాష్ట్రంలో ఉన్నతమైన విద్యకు మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు కృషి చేస్తున్నారన్నారు. విద్యార్థులు ప్రతిభను కన బరిచి దేశ ఉన్నతిని పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భీమిలి డివిజన్ ప్రెసిడెంట్ గంటా. నూకరాజు,కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల. శ్రీరామచంద్రమూర్తి, మాన్యాల సోంబాబు కాసరపు నాగరాజు,పి. యోగి, గిడుతూరి. శ్రీనివాసరావు, దాసరి.వెంకటేష్ ,మారోజు సంజీవ్,జి.పోలిరాజు కనకల అప్పలనాయుడు, కె.జి.బి. పాఠశాల ప్రత్యేక అధికారిని గ్రేస్ లిల్లీ సిబ్బంది మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పొత్తు పెట్టుకుంటే వ్యతిరేకిస్తా

## మంత్రి అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం : కాంగ్రెస్ పార్టీతో చంద్రబాబు పొత్తు పెట్టకుంటే ముందుగా తానే వ్యతిరేకిస్తానని జరాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విధివిధానాలకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ పుట్టిందన్నారు. కాంగ్రెస్ పొత్తు పెట్టుకుంటే అంతకంటే దుర్మార్గం ఉండదన్నారు. వైయస్సార్ పార్టీ నాయకులకు దమ్ముంటే విశాఖ ఏజెన్సీలో బాక్సైట్ తవ్వకాలు జరిపిస్తామని ప్రకటించాలన్నారు. ఆన్‌రాక్ కర్మాగారం తెరిపించడానికి తమకు అభ్యంతరం లేదని పరిశ్రమకు మేము వ్యతిరేకం కాదన్నారు. కాపులకు బిసి సర్టిఫికేట్లు ఇవ్వడాన్ని తాను వ్యతిరేకిస్తున్నట్లుగా ప్రచారం చేస్తున్నారని, ఇది వాస్తవం కాదన్నారు. నర్సీపట్నం ఆర్టీసి కాంప్లెక్స్‌లో మల్టీప్లస్ నిర్మాణ పనులను జరగనిచ్చే ప్రసక్తే లేదని చెప్పారు. కాదని మొండిగా నిర్మాణం చేపడితే ఊరుకునేదిలేదన్నారు. మంత్రి పదవీ పోయినా మల్టీప్లస్ నిర్మాణంలో రాజీపడే ప్రసక్తే లేదని చెప్పారు.

# సమస్యల పరిష్కారానికి ఒకరోజు నిరాహారదీక్ష




భీమునిపట్నం : చిట్టివలస గ్రామ సమస్యలు పరిష్కారం నకు చిట్టివలస ప్రగతి పట్టణ అభివృద్ధి సంక్షేమ సేవాసంఘం ఆధ్వర్యంలో తగరపువలస జంక్షన్ లో ఒకరోజు నిరాహారదీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా ఎం.ప్రసాద్ మాట్లాడుతూ టీడీపీ నాయకత్వం రాజ్యమేలుతున్నా చిట్టివలస లో సమస్యలు సమస్యలు గా ఉండిపోయాయని అన్నారు.

చిట్టివలస్ లో శ్మశానవాటిక అభివృద్ధి చేయాలని,జివిఎంసి మంచి నీటి ఫిల్టర్ ప్లాంట్ నిర్మాణం చేయాలని, ముఖ్యంగా తగరపువలస కు రైతు బజార్ నిర్మించాలని తదితర అంశాలపై ఒకరోజు నిరాహారదీక్ష చేపట్టినట్లు అన్నారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జె.రమణ,కార్యదర్శి ఎన్.నాగ భుషణరావు, కోశాధికారి శ్రీనివాసరావు, సిపిఐ నాయ కులు అల్లు బాబూరావు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నవ వధువు ఆత్మహత్య



మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్సై హరికృష్ణ, తహశీల్దార్ అప్పలనాయుడు

రోలుగుంట : పెళ్లైన మూడు నెలలు కాకుండానే భర్త మాటలతో మనస్థాపం చెంది వ్యవసాయ బావిలోకి దూకి నిండు జీవితాన్ని ఆత్మహత్య చేసుకున్న సంఘటన అందరిని కలచి వేసింది. దీనిపై తల్లి పిల్లా మణి ఫిర్యాదు మేరకు ఎస్సై సిహెచ్.హరికృష్ణ అందించిన వివరాలు ప్రకారం మండలంలోని కొండపాలెం గ్రామానికి చెందిన పిల్లా మణి, సత్యారావుల కుమార్తె అయిన భూలక్ష్మి(19)కి మూడు నెలల క్రితమే మాకవరపాలెం మండలం గిడుతూరు గ్రామానికి చెందిన అధికారి శ్రీనివాసరావుతో పెళ్లి నిశ్చయించి మే 3న వివాహం చేశారు. పెళ్లి అయిన తర్వాత గత నెల క్రితమే స్వగ్రామం కొండపాలెంకు ఆపడానికి తల్లి మణి తీసుకువచ్చిందని తెలిపారు. భూలక్ష్మితో శ్రీనివాసరావు తరచూ ఫోన్‌లో మాట్లాడుతూ బాగోగులు అడిగేవాడని ఎప్పటిలాగే బుధవారం రాత్రి 10 గంటల సమయంలో శ్రీనివాసరావు ఫోన్ చేశాడని ఇద్దరు గంట పాటు మాట్లాడుకున్నారని అప్పటికే తల్లి నిద్రపోగా భూలక్ష్మి భర్త శ్రీనివాసరావు మధ్య మాటల వాగ్వాదాలతో భూలక్ష్మి మనస్థాపం చెంది అర్ధరాత్రే తన కాళ్లకు కాళ్ల పట్టీలు, శతమానం చేతి గాజులు తీసి ఇంటి దగ్గరే పెట్టి రోలుగుంటలో స్థానిక టింబర్ డిపో పక్కన ఉన్న వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఉదయం తల్లిలేచి చూసే సరికి కుమార్తె భూలక్ష్మి లేకపోవడంతో తనకాళ్ల పట్టీలు, గాజులు చూసి ఏమైందని ఎక్కడికి పోయిందని వెతకగా బావిలో పడి మృతి చెంది తేలిన శవాన్ని చూసి స్థానికులు సమాచారం అందించారు. దీంతో ఎస్సై హరికృష్ణ సంఘటనా స్థలాన్ని చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

**మహారాజశ్రీ అదనపు జిల్లా మరియు ఫ్యామిలీ కోర్టు**
**విజయనగరం**
**I.A.1208/2016 M.V.O.P.371/2011**
**Between :-**
**Korada Narayana Rao ...Petitioner**
**And:-**
**P.Nageswara Rao and Others ...Respondents**
**నోటీసు**
**టు**
**R1**
**పరిపల్లి నాగేశ్వరరావు, S/o. అప్పల నరసయ్య, Driver of Ashok by land cargo Van No.AP 16 TB 9966. R/o.Opp.Police Station, భీమునిపట్నం గ్రామం మరియు మండలం, విశాఖపట్నం జిల్లా.**
పై నెంబరు గల కోర్టు యందు పిటిషనర్ యాక్సిడెంట్ కేసు నమోదు చేయగా, శ్రీ కోర్టు వారు మీకు పలుమార్లు నోటీసులు పంపించినను తీవ్ర జాప్యం చేయడం వలన తిరస్కరించుట వల్ల **తేది.30-08-2018న** వాయిదా కలదని ఈ నోటీసు పత్రికా ముఖంగా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ఆర్డరు వేసి యున్నారు. కావున వాయిదా రోజున **(30-08-2018) దిన ఉదయం 10.30 ని॥షాలకు** మీరు గాని, మీ న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టునకు హాజరై మీ వాదనను తెలియజేసుకొనవలెను. లేని యెడల శ్రీ కోర్టు వారు మీకు పరోక్షమందు తీర్మానించుదురని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
**K. రవిబాబు**
**పిటిషనర్ తరపు న్యాయవాది**
**విజయనగరం.**

**IN THE HONOURABLE COURT OF THE VII ADDL. SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**
**O.S.No.284/2018**
**Between:**
**SURABHI SUJATHA ...Plaintiff**
**And :**
**B.APPALA RAJU & OTHERS ...Defendants**
**To**
**D-1 BANGARI APPALA RAJU S/o.Surya Rao, Hindu, aged about 42 years, Rly.Qtr.No.34/1, Marripalem, Visakhapatnam.**
**D-2 IROTHI SANYASI RAO S/o.Appala Naidu, Hindu, aged about 57 years, Rly.Qtr.No.43/9, Thatichetlapalem, Visakhapatnam.**
**D-3 SONTYAPU SRINIVASA RAO S/o Veeranna, Hindu, aged about 39 years, Rly.Qtr.No.36/1, Thatichetlapalem, Visakhapatnam.**
**D-4 DASARI SIMHACHALAM S/o Krishna Rao, Hindu, aged about 45 years, Rly.Qtr.No.76/A, Thatichetlapalem, Visakhapatnam.**
**SUIT SUMMON**
Take notice that the above named plaintiff has instituted the above suit against both of you for a sum of **Rs.6,45,333/-** with interest and costs. Both of you are hereby summoned to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above suit on **29-08-2018 at 10.30 A.M.** in default of your appearance on that day the suit will be heard and determined in your absence.
**ADAPA VENKATESWARA RAO**
**Advocate**
**D.No.44-45-35,**
**Narendra Nagar,**
**Visakhapatnam-16.**

## ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల భవనం ధారాదత్తం




పెద్దాపురం: రాష్ట్ర ప్రభుత్వ పెద్దాపురం పట్టణంలో సర్వే నెం.1080లో 1680 మంది విశ్రాంతి ఉద్యోగులకు కేటాయించిన భవనం అన్యాక్రాంతం అవ్వడంపై సర్వత్ర ఆసంతృప్తి వెలువడుతున్నది. పట్టణంలో ప్రభుత్వ ఉద్యోగులకు, ఫెన్సనర్స్‌కి ప్రతినెల 3 కోట్ల రూపాయలు వారి ఖాతాలో జమ చేయడానికి సబ్ ట్రెజరీ కార్యాలయంఉన్నది. అయితే అది పురాతనమైన బ్రిటీష్ కాలంనాటి భవనం కావడంతో శిధిలావస్థలో ఉన్నది. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, హెూంమంత్రి, చినరాజప్ప పట్టణంలో ఆర్డీవో, ఎం ఆర్.ఒ. నూతన భవనాల నిర్మాణాలతపాటు, సబ్ ట్రెజరీ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా శిధిలమైన సబ్‌ట్రెజరీ కార్యాలయాన్ని తక్షణం వేరేచోటకు తరలించవలసివచ్చినది. తూర్పుగోదావరి జిల్లా కొత్తపేటలోగల సబ్‌ట్రెజరీ కార్యాలయాన్ని ఇదే విధంగా కొత్తపేటలోగల విశ్రాంతి ఉద్యోగుల భవనంలకి తరలించడం జరిగిందని ఎటిఒ ఎం సూర్యనారాయణ తెలిపారు.

పెద్దాపురం సబ్‌ట్రెజరీని కూడ ఎదురుగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల భవనంలోకి తరలించడానికి అసోసియేషన్ కార్యదర్శి గోవిందరావుని సంప్రదించగా, భవనం తమ స్వాధీనంలో లేదని, లీజ్‌కి ఇవ్వబడినదని, ప్రెసిడెంట్‌ని అడిగి చెపుతానని చెప్పినట్లు ఎ.టి.ఒ. తెలిపారు.

ప్రభుత్వ భవనమైన విశ్రాంతి ఉద్యోగుల భవనం తాత్కాలికంగా సబ్‌ట్రెజరీకి ఇవ్వాలని కోరినట్లు ఎ.టి.ఒ. సూర్యనారాయణ మూర్తి తెలిపారు. ఈ సమావేశంలో ట్రెజరీ ఉద్యోగి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనాలు...బకాయి జీతాలచెల్లించాలి జీజీహెచ్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ధర్నా




కాకినాడ: తూర్పుగోదావరిజిల్లా ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు జివోనెం151 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని... మార్చినెల నుండి బకాయి పట్ట వేతనాలు తక్షణం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగాఅవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు స్వాతి, సత్య,మణికుమార్ మాట్లాడుతూఏళ్ళ తరబడి జీజీహెచ్‌లో సేవలందిస్తున్నా కేవలం రూ.4 నుండి 5వేలు మాత్రమే జీతాలు చెల్లిస్తున్నారిని ఆవేదన వ్యక్తం చేసారు.గత 5నెలలుగా జీతాలు చెల్లించలేదన్నారు. అసలే చాలీచాలని జీతాలు ఆపై నెలనెల చల్లించకపోవడంపై తమ కుటుంబ సభ్యులతో పాటు రోడ్డున పడే పరిస్థితులు తలెత్తాయని కన్నీటి పర్యాంతమయ్యారు. ఎన్నిసార్లు అధికారలుకు, ప్రజాప్రతి నిధులకు తమ గోడు విన్నవించుకున్నా న్యాయం జరగడం లేదన్నారు. న్యాయసమ్మతమైన కోర్కెలు పరిష్కరించకపోతే సెప్టెంబర్ 10,11 తేదీలలో విధులు బహిష్కరించి నిరసనలు తెలపుతామన్నారు.

## నిక్ ద్వారా సమాచారం అందడంలేదు

యానాం: పరిపాలనాధికారి కార్యాలయంలో ఉన్న ఎన్ఐసి (నిక్) ద్వారా వివిధ పత్రికల ద్వారా వెలవడుతున్న సమాచారాన్ని యానాం ప్రజలకు అందించడంలో సంవత్సరం కాలంగా విఫలమవుతున్నారని పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావుకు శ్రీకృష్ణ చంద్రకళ నత్యమండలి అద్యక్షులు కొరుకొండ ప్రసాదరావు ఫిర్యాదుచేశారు, నిక్ సెంటర్‌లో ప్రింటర్, స్కేనర్ పనిచేయడంలేదని గతంలో ఉన్న మధుసుదనరావు ఉన్న కాలం నుండే యానాం ప్రజలకు సమాచారం అందడంలేదన్నారు. ప్రస్తుతం నిక్ అధికారి కె శ్యామలరావు దృష్టికి సమస్యను తీసుకువెళ్ళగా ప్రింటర్, స్కేనర్ పనిచేయడంలేదని తెలియజేశారన్నారు. ఇతర దేశాలలో ఉన్నవారికి యానాం వాసులకు ఇక్కడ జరుగుతున్న పరిస్థితులను పత్రికల ద్వారా చూసే అవకాశ ఉండేదన్నారు. అధికారుల అలసత్వం వలన సమాచారం అందకపోవడంతో వారు ఆవేదన వెల్లబుచ్చుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రింటర్, స్కేనర్ ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు సమాచారం అందేలా చర్యలు చేపట్టాలని కోరారు.

## వానలు పడిన -నీళ్లు అందనిపోలాలు

అనంతగిరి : ఏకదాటివానలు కురిసిన మెట్ట పొలాలకు నీరు అందక గిరిజనుల పంటపొలం బీడుగా మారింది. మండలంలో ఇటివల కురిసిన వాన మాములు వర్షపాతం కావడంతో ఏజెన్సీ ప్రాంతపు భూములు నీటికి తడువక పంటలు పండించే అవకాశం లేక గిరిజనరైతులు దిక్కుతోచని పరిస్థితి లో గోడు ఎవరికి చేప్పుకోవాలో అర్ధంకావటంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పండిదాం అంటే బోర్లు లేక వర్షపు నీరుకి ఆధారపడటం వలనే ఈ దుస్థితి ఏర్పడుతుందని గిరి రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైన ప్రభుత్వం గిరిజన రైతులు సమస్యను గుర్తించి ప్రత్యామ్నాయ మార్గం చూపాలని రైతులు కోరుచున్నారు.

## వాణిజ్య సముదాయం పిర్యాదు పై విచారణ చేపట్టిన సబ్ కలెక్టర్ బాలాజీ

అనంతగిరి : మాండలకేంద్రంలో ఐటిడిఎ వాణిజ్య సముదాయం తగాదుల కారణంగా అనంతగిరి గిరిజన యువకులు సమూహము ఇచ్చిన ఫిర్యాదును స్పందించిన సబ్ కలెక్టర్ బాలాజీ అనంతగిరి మండలకేంద్రంలో వచ్చి విచారణ చేపట్టారు విచారణ చేపట్టగా ఉమామహేశ్వరరావు అను వ్యక్తి మూడు గదులు ఆక్రమణ చేసి ఉండగా వాటిలో ఒక గది మాత్రమే తనకు కేటాయించి మిగితా రెండు గదులు యూత్ ను అప్పగించారు. అందులో ఒక గదిని ఇదివరలో గ్యాస్ కార్యాలయం నిమిత్తం జి సిసి వారికి కేటాయించారు. తాసీల్దార్ కార్యాలయానికి తనికి అనంతరం తిరిగి పాడేరు ప్రయాణం అయ్యారు. సబ్ కలెక్టర్‌తోటు తాహశీల్దార్ లింగయ్య డిటి రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కాపు ఐక్య వేదిక ద్వారా రమణ కుటుంబానికి ఆర్ధిక సాయం



పిఠాపురం : నియోజకవర్గంలోని కాపు ఐక్య వేదిక ఆధ్వర్యంలో చక్కపల్లి రమణ కుటుంబానికి ఆర్ధిక ఆయం అందజేశారు. మాజీ మంత్రి, కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం రమణ కుటుంబానికి కాపు ఐక్య వేదిక ద్వారా లక్ష రూపాయలు అందజేయడం జరిగింది. 2016లో రోడ్డు ప్రమాదంలో చక్కపల్లి రమణ మృతి చెందాడు. రమణ కుమార్తె పెళ్లి నిశ్చితార్థం కార్యక్రమంలో రూ.లక్షల బాండు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి కాపు జేఏసీ నాయకుడు గుండా వెంకటరమణ, కాపు ఐక్య వేదిక నాయకులు బుర్రా అనుబాబు, కొండేపూడి శంకర్రావు, జువ్వాది కృష్ణ, మాధవరావు, బాలిపల్లి రాంబాబు, మార్నిడి రంగబాబు, కర్నిడి శ్రీను, మసకపల్లి రాజా, రెడ్డి రమేష్, మేడిది శీను, దంగేటి ఆదినారాయణ పాల్గొన్నారు.

## ప్రారంభానికి తయారైన కార్యాలయ భవనాలు

పెద్దాపురం: పెద్దాపురం పట్టణంలో కొన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సొంతభవనాలు లేకపోవడం, ఉన్న భవనాలు శిధిలావస్థకు రావడంతో ఈ నేపథ్యంలో ప్రభుత్వ భవనాలు అన్నీ ఒకేచోట సొంతభవనాలు నిర్మించాలన్న ఉద్దేశ్యంతో రూ. 3 కోట్ల వ్యయంతో చేపట్టిన అగ్నిమాపక కార్యాలయం, డిఎస్‌పి కార్యాలయం, ఎంపిడిఒ కార్యాలయం, నివాస భవన నిర్మాణాలు పూర్తిఅయ్యాయి త్వరలో వీటి ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటుచేస్తారు.

## ఘనంగా టంగుటూరి జయంతి

యానాం: స్వతంత్ర్య సమరయోధుడు ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని యానాంలో ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం స్థానిక ఎస్టీపిపి కళాశాలలో గల ఆయన విగ్రహానికి కళాశాల ప్రిన్సిపల్ ఎన్. దినకర్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బానుప్రసాద్, విజయలక్ష్మి, రత్నప్రభ, రామలింగేశ్వరరావు, ప్రకాష్, సత్యవాణి, సత్యనారాయణ, శ్రీనివాసరావు, పద్మావతి తదతరుల నివాళులర్పించారు.

# అభివృద్ధి పథంలో 20వ వార్డు

## నగర దర్శనిలో ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం: విశాఖదక్షిణం 20వ వార్డును అభివృద్ధి పథంలోకి నడిపిస్తున్నామని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ స్పష్టంచేశారు. రోడ్లు, డ్రైన్లను యుద్ధప్రాతిపదికన ఆధునీకరిస్తున్నామని, అంగన్వాడి కేంద్రానికి మరమ్మతులు చేపట్టి ఆధునీకరిస్తున్నామన్నారు.గురువారం చేపట్టిన నగరదర్శిని కార్యక్రమంలో ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ల కోసం ఎవ్వరూ ఆందోళన చెందవద్దని అర్హులైన ప్రతిఒక్కరికి పెన్షన్ అందించే బాధ్యత మాపై ఉందన్నారు.

పేదల సొంతింటి కల నెరవేరే రోజు దగ్గర్లోనే ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు బొట్టా పరదేశీయాదవ్, వినయ్, సంతోష్ పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాన్ని సందర్శించిన మాజీ మంత్రి విశ్వరూప్



అమలాపురం: ఇటీవల కురిసిన భారీ వర్షాలు కారణంగా ముంపుకు గురైన ఇందుపల్లి గరువు గ్రామాన్ని మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పినిపే విశ్వరూప్ సందర్శించి వరద బాధితులను పరామర్శించారు. అమలాపురం రూరల్ మండలం ఇందుపల్లి గరువు, జాంజవులపేటలో ఆయన ముంపు ప్రాంతాలను పరిశీలించి ప్రభుత్వం ఆహార పానీయాలు సక్రమంగా అందజేస్తుందా లేదా అని బాధితులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వం నుండి రావాల్సిన సహయాన్ని సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి మండల అధ్యక్షులు బొంతు గోవిందు శెట్టి, గ్రామ అధ్యక్షులు కుడుపూడి నాగరాజు, దొమ్మేటి శ్రీనివాస్, దొంగ శ్రీను, జల్లి ఆనందరావు, బొంతు ప్రకాష్, విఆర్ఓ రమణ, పెదపూడి శ్రీనివాస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టౌన్‌హాల్ కమిటీ ఆర్.టి.సి. పాస్‌లు పంపిణి



కాకినాడ: స్థానిక శ్రీరామ్ నగర్ నగర పాలక సంస్థ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు 30వేలు రూ॥ విలువచేసే ఆర్.టి.సి. పాస్‌లను 600మంది విద్యార్థులకు స్థానిక టౌన్‌హాల్ కమిటీ సభ్యులు గురువారం ఉదయం అందజేసారు. టౌన్ హాల్ కమిటీ కార్యదర్శి జ్యోతుల రాము మాట్లాడుతూ విద్యార్థులు ఇతర ప్రాంతాలనుండి నగరానికి ఆర్‌టిసి బస్సులద్వారా వస్తూఉంటారని వారికి అవసరమైన పాస్‌ల తాలూకు మొత్తాన్ని టౌన్‌హాల్ కమిటీ చెల్లించి ఉచితంగా అందజేసామని చెప్పారు. విద్యార్థులు బాగా చదువుకొని రాణించాలని ఆకాంక్షను వ్యక్తం చేసారు. ఇప్పటికే టౌన్‌హాల్ కమిటీ ఆధ్వర్యంలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు స్కాలర్‌షిప్ రూపంలో నగదు మరియు ల్యాప్‌టాప్‌లు పుస్తకాలను అందజేస్తున్నామని గుర్తుచేసారు. టౌన్ హాల్ ఏర్పాటులో ప్రధాన ఆశయమైన నగరంలో విద్యను మరియు విజ్ఞానాన్ని అభివృద్ధి చేయడమే తమ కమిటీ ఆశయమని అందుకు అనుగుణంగా సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని చెప్పారు.

కార్యక్రమంలో బళ్ళ సత్యప్రసాద్, టి. ఉమామహేశ్వర రావు, బొబ్బిలి దొరబాబు, జొన్నాడ పట్టాభి రామారావు, మార్నీడి సుబ్రహ్మణ్యంతోపాటు పలువురు సభ్యులు మరియు ఆర్.టి.సి. అధికారులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నా రు. టౌన్ హాల్ కమిటీ అధ్యక్షులు యార్లగడ్డ వీర్రాజు మాట్లాడుతూ పాఠశాల స్థాయినుండి సేవా కార్యక్రమాలు నిర్వహించడంద్వారా విద్యార్థులలో సమాజంనుండి అందుకుంటున్న సేవలను జ్ఞప్తికి ఉంచుకొని పెద్దవారైనతరువాత మరికొందరికి సేవ చేయాలన్న ఆకాంక్ష కలుగుతుందన్నారు. సామాజిక సేవా కార్యక్రమ నిర్వహణలో టౌన్‌హాల్ సముచిత పాత్రను నిత్యము పోషిస్తోందని అందుకు సభ్యులు అందిస్తున్న నిరంతర సహకారమే కార్యక్రమాల విజయవంతానికి కారణమని చెప్పారు. టౌన్ హాల్ ద్వారా ప్రతీ సంవత్సరం క్రమం తప్పకుండా జాతీయస్థాయి క్రీడా పోటీలను నిర్వహించడం, వేశవికాలంలో చలివేంద్రాలు నిర్వహించడం, దీపావళి వంటి పండుగ దినాలలో దివ్యాంగుల, అంధుల పాఠశాలలో పంపిణీ చేయడం ఇలా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉన్నామని ఆయన చెప్పారు. భవిష్యత్తులోను సభ్యుల సంయుక్త సహకారంతో అనేక సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు.

# కొనసాగుతున్న వరద ఉధృతి

## టైటిల్‌లాక్ వద్ద అధికారులు మరమ్మతు పనులు



యానాం: వృద్ధగౌతమి గోదావరిలో వరద ఉధృతి వారం రోజులుగా కొనసాగుతుంది ఎగువ ప్రాంతాలలో వరద తగ్గుముఖం పడుతున్నప్పటికీ యానాంలో వరద ఉధృతి నీలకడగా కొనసాగుతుంది. రాజీవ్‌గాంధీ బీచ్‌లోని జిసెస్ విగ్రహం వద్ద గురువారం సాయంత్రానికి 1.5 మీటర్లు నీరు ఉన్నట్లు పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు తెలిపారు. గోదావరిని ఆనుకొని వున్న పలు కాలనీలు ముంపుకు గురై ఉండటంవలన సుమారు 1800 మందికి ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం అన్న సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. కొంతమంది పురనావాస కేంద్రాలకు రాకుండా ఏటిగట్టులమీదే గుడిసేలు వేసుకొని ఇల్లును కాపాలా కాసుకుంటున్నారన్నారు. పునరావాస కేంద్రాలకు రమ్మన్నా వారు రావడం లేదన్నారు. ముంపు ప్రాంతాలన్ని పరిశీలించి ఎప్పటికప్పుడు సహాయ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ముంపు ప్రాంతాలలోని ఎటువంటి అంటువ్యాధులు ప్రభలకుండా వైద్య సిబ్బందితో మందులు పిచకారీ చేయించడం అలాగే రోగులకు మందులు ఉచితంగా పంపిణీచేస్తున్నామన్నారు. ప్రస్తుత పరిస్థితిని బాధితుల వివరాలను పుదుచ్చేరి ప్రభుత్వానికి నివేదించినట్లు తెలిపారు. కురుసం పేట, టైటిల్‌లాక్ గేట్లు తెగిపొయిన అప్పటినుండి దవళేశ్వరం ఇరిగేషన్ అధికారులు అడ్డుకట్ట వేసేందు కు చేస్తున్న మరమ్మతు పనులు ఫలించకపోవడంతో కొరంగి ఆత్రేయ నదీపాయకు వరద ఉధృతి కొనసాగుతుంది. ఈ ప్రవాహాన్ని నియంత్రించేదుకు ఇనుపరేకులను గేట్లువద్ద దించి, వలలో ఇసుక మూటలను కట్టి దించుతున్నప్పటికీ అడ్డుకట్ట పడకపోవడంతో సిబ్బంది ఆందోళనకు గురవుతున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ పనులు చేపట్టినప్పటికీ ఫలితం కనిపించడంలేదు. ఈ ఘటనపై ఇరిగేషన్ సిబ్బంది వారియొక్క సమస్యలను విలేఖరుల దృష్టికి తీసుకువచ్చారు. టైటిల్‌లాకఖ వద్ద గేట్లను పరిరక్షించేందుకు పర్మినెంట్ సిబ్బందిని నియమించకపోవడంవలన గేట్లు తుప్పపట్టి శిథిలావస్థకు చేరుకుంటున్నాయని వరదలు వచ్చే సమయంలో అత్యవసర పనులకు నియమించినప్పుడు ఉన్నవాటిని చేయడం మినహా మా చేతులో ఏమి ఉండదని వారు ఆవేదన వెల్లబుచ్చారు. టైటిల్ లాక్ గేట్లు మూడునెలలకు ఒకసారి సర్వీసింగ్‌చేయవలసి ఉందని అవి సక్రమంగా చేయకపోవడం వలన ఈ పరిస్థితి ఏర్పడ్డాయన్నారు. గతంలో ఈ గేట్ల మరమ్మతుకు పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు దీనికి అయ్యే ఖర్చును భరించేవారన్నారు. ఎవరైనా ఆయన దృష్టికి తీసుకువెళ్తే వాటికి అయ్యే ఖర్చును ఇవ్వడానికి ముందుకు వచ్చేవారన్నారు. ఆయన అందుబాటులో లేకపోవడం ఎక్కువ సమయం పుదుచ్చేరిలో ఉండటంవలన గేట్లకు మరమ్మతులకు నోచుకోకపోవడం ఈ పరిస్థితి ఏర్పడ్డాదన్నారు. ఇప్పటికైనా రెగ్యులర్ సిబ్బందిని నియమించి ఎప్పటికప్పుడు మరమ్మతు చేస్తే ఎటువంటి నష్టం వాటిల్లదన్నారు. వరద ఉధృతి తగ్గేవరకు ఎంతప్రయత్నించినా అడ్డుకట్ట పడదని అన్నారు.

# వైకాపా నేత జగన్ ప్రజాసంకల్ప యాత్ర దృశ్యమాలిక










## ప్రేమ పయనంలో..



హరిక ృష్ణ, అక్షిత జంటగా నటిస్తున్న చిత్రం ప్రేమెంత పనిచేసే నారాయణ. జొన్నలగడ్డ శ్రీనివాసరావు దర్శకుడు. సావిత్రి జొన్నలగడ్డ నిర్మించారు. సోమవారం హైదరాబాద్‌లో చిత్రబ ృందం పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటుచేసింది. దర్శకుడు మాట్లాడుతూ ఈ సినిమాలోని ఈ బుజ్జిగాడికి నచ్చేశావే వీడియోసాంగ్‌ను దర్శకుడు క్రిష్, హరిలో రంగహరి పాటను హీరో రవితేజ, అట్టా సూడమాకు గీతాన్ని నటి జయప్రద, అమర్‌సింగ్ విడుదలచేశారు. ఈ వీడియో సాంగ్స్‌కు చక్కటి ఆదరణ లభిస్తున్నది. హరిక ృష్ణ డ్యాన్స్‌లను ప్రతి ఒక్కరూ ప్రశంసిస్తున్నారు. జగపతిబాబు వాయిస్ ఓవర్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. త్వరలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం అని అన్నారు. కుటుంబ విలువలకు ప్రేమకథను జోడించి రూపొందిస్తున్న చిత్రమిది. ప్రేమను జయించుకునే క్రమంలో ఓ యువకుడికి ఎదురైన పరిణామాలు ఆసక్తిని పంచుతాయి అని హరిక ృష్ణ చెప్పారు. అభినయానికి ప్రాధాన్యమున్న పాత్రను పోషించానని అక్షిత చెప్పింది. ఈ కార్యక్రమంలో రాంబాబు గోసాల, ఆదిత్య నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## చిత్రభాను

# లిప్‌లాక్ వద్దన్నందుకు..

ఈ మధ్య కాలంలో సినిమాల్లో ముద్దుసీన్లు సర్వసాధారణం అయిపోయాయి. కొన్ని సినిమాలకైతే ముద్దు సీన్లే ప్రధానంగా స్ర్టిప్టు రాసుకుంటున్నారు దర్శకులు. మరీ ఇన్ని ముద్దు సీన్లా? అని ఎవరైనా ప్రశ్నిస్తే స్ర్కిప్టు డిమాండ్ చేసింది కాబట్టి తప్పలేదని తేగేసి చెబుతున్నారు. ఇలాంటి స్ర్కిప్టులతో హీరోయిన్లను సంప్రదించినపుడు వారు ముద్దు సీన్లు చేయడానికి నో చెబితే నిర్దాక్షిణ్యంగా తమ సినిమాలకు దూరం పెడుతున్నారు. తనకూ ఇలాంటి అనుభవమే ఎదురైంది అంటోంది 'ప్రేమమ్' మూవీ ఫేం, మలయాళ బ్యూటీ మడోన్నా సెబాస్టియన్. ముద్దు సీన్లు వద్దన్నందుకు తనకు మూడు పెద్ద సినిమాల్లో అవకావాలు పోయాయని, అయినా సరే ఏ మాత్రం బాధ పడలేదని, ఎందుకంటే తాను అలాంటి సీన్లకు పూర్తి గా వ్యతిరేకమని ఇటీవల పత్రిక ఇంటర్వ్యూలో వెల్లడించింది. నాకు బిడియం ఎక్కువ, బయటివారితో మాట్లాడేందుకు భయపడే తత్వం. తొలిసారి కౌగిలింత సీన్ చేసిన తర్వాత ఏడ్చేశానని ఆమె చెప్పుకొచ్చారు. సినిమాలు చేయగా చేయగా అలాంటి భయం తనలో పోయిందన్నారు. సినిమాల ఎంపికలో ముందుగా కథ నచ్చాలి, ఆ తర్వాత నా పాత్ర ప్రధాన్యత నచ్చాలి. ఈ రెండింటి తర్వాతే దర్శకుడు ఎవరు? పారితోషికం ఎంత? అనే విషయాలకు ప్రాముఖ్యత ఇస్తానని మడోన్నా తెలిపారు. ఎవరితోనైనా ప్రేమలో ఉన్నారా? అనే ప్రశ్నకు మడోన్నా స్పందిస్తూ... ఇలాంటివి తన వ్యక్తిగతమని, వీటిని ఎవరితోనూ పంచుకోవడం తనకు ఇష్టం ఉండదన్నారు. ఏదైనా సమయం వచ్చినపుడు అన్ని విషయాలు తానే బయట పెడతాను అని తెలిపారు.



## ఏపీఈపీడీసీఎల్‌లో టంగుటూరి ప్రకాశం పంతులుగారి

# 147వ జయంతి వేడుకలు



విశాఖపట్నంః ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ హెచ్‌వై దొర అన్నారు. గురువారం ఉదయం సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో టంగుటూరి ప్రకాశం 147వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వై దొర టంగుటూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా సిఎండి దొర మాట్లాడుతూ ప్రకాశం పంతులు స్వాతంత్ర్య సమరంలో సైమన్ కమిషన్‌ను ఎదిరించి చురుకుగా వ్యవహరించడమే కాకుండా, ప్రత్యేకాంధ్ర ఉద్యమంలో ఎంతో కీలకంగా వ్యవహరించి 1953లో కర్నూలు రాజధానిగా ఏర్పడిన ఆంధ్ర రాష్ట్రానికి తొలుత ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన మహనీయుని జయంతి వేడుకలను జరుపుకోవడం ఎంతో స్ఫూర్తి దాయకమన్నారు. ప్రకాశం పోరాట పటిమను, నిజాయితీని, సమాజం పట్ల వారి అంకిత భావాన్ని మనందరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు బి. శేషుకుమార్, టివిఎస్ చంద్రశేఖర్, శోభా హైమవతి, సిజిఆర్ఎఫ్ చైర్‌పర్సన్ దుంపల ధర్మారావు, సిజిఎంలు పి. నాగేశ్వరరావు, కెఎస్ఎన్‌కెఎన్ఎస్ మూర్తి, ఆర్. శ్రీనివాసరావు, ఓ. సింహాద్రి, పిఎస్ కుమార్, పివివి సత్యనారాయణ, వి.విజయ లలిత, జి. శరత్ కుమార్, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది ఆంధ్రకేసరికి ఘన నివాళులర్పించారు.

# కోహ్లీ రికార్డులపై రికార్డులు

- కెప్టెన్‌గా బ్రాడ్‌మన్
- పాంటింగ్ రికార్డు బ్రేక్



హైదరాబాద్: టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ రికార్డుల మీద రికార్డులు సృష్టిస్తున్నాడు. ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరిస్‌లో భాగంగా నాటింగ్ హామ్ వేదికగా జరిగిన మూడో టెస్టులో ఆతిథ్య ఇంగ్లాండ్‌పై టీమిండియా 203 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే.

దీంతో ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరిస్‌లో ప్రస్తుతం టీమిండియా 1-2తో నిలిచింది. మూడో టెస్టులో రెండు ఇన్నింగ్స్‌లు కలుపుకుని 200కి పైగా పరుగులు సాధించిన కోహ్లీ.. జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఈ క్రమంలో విరాట్ కోహ్లీ మరో అరుదైన రికార్డుని తన ఖాతాలో వేసుకున్నాడు.

జట్టు విజయం కోసం 200పైగా పరుగులు అత్యధికసార్లు చేసిన కెప్టెన్‌గా విరాట్ కోహ్లీ రికార్డు సృష్టించాడు. విరాట్ కోహ్లీ 200కు పైగా పరుగులు సాధించిన ఏడు సందర్భాల్లో భారత జట్టు విజయం సాధించింది. గతంలో ఈ రికార్డు ఆస్ట్రేలియా దిగ్గజాలు డాన్ బ్రాడ్‌మన్, రికీ పాంటింగ్‌ల పేరిట ఉండేది.

వీరిద్దరూ ఈ ఘనతను కెప్టెన్లుగా ఆరుసార్లు సాధించారు. ఇక, భారత కెప్టెన్లలో చూస్తే జట్టు గెలుపు కోసం ధోనీ 200పైగా పరుగులను ఒక్కసారి సాధించాడు. 2013 ఫిబ్రవరిలో ఆస్ట్రేలియాతో చెన్నైలో జరిగిన టెస్టులో ధోనీ 224 పరుగులు చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు.

అయితే కోహ్లీ కెప్టెన్‌గా ఒక టెస్టులో 200కు పైగా పరుగులు సాధించడం ఇది పదోసారి. భారత కెప్టెన్‌గా ఇది కూడా ఒక రికార్డే కావడం విశేషం. ఇప్పటి వరకు ఏ భారత కెప్టెన్ ఇన్నిసార్లు టెస్టుల్లో 200కు పైగా పరుగులు సాధించలేదు. మూడో టెస్టులో టీమిండియా విజయం సాధించడం ద్వారా అనేక రికార్డులను సొంతం చేసుకుంది.

భారత్ తరపున టెస్టుల్లో అత్యధిక విజయాలు (22) సాధించిన రెండో కెప్టెన్గా కోహ్లీ నిలిచాడు. ఈ క్రమంలో గంగూలీ (21)ని అధిగమించాడు. ఈ జాబితాలో ధోని (27) విజయాలతో అగ్రస్థానంలో ఉన్నాడు.

ట్రెంట్‌బ్రిడ్జ్ స్టేడియంలో భారత్‌కు ఇది రెండో విజయం. 2007లోనూ ఓసారి గెలిచింది.

ఇంగ్లండ్‌పై భారత్‌కు పరుగుల పరం (203)గా ఇది మూడో అతిపెద్ద భారీ విజయం.

ఈ టెస్టు మ్యాచ్‌లో భారత పేసర్లు తీసిన వికెట్ల సంఖ్య 19. ఈ ఏడాది దక్షిణాఫ్రికాపై అత్యధికంగా 20 వికెట్లు తీశారు.

# లాభాలతో ముగిసిన మార్కెట్లు



ముంబయి: మార్కెట్లు గురువారం లాభాలతో ముగిశాయి. ఉదయం సూచీలు రికార్డు లాభాలతో ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. నిఫ్టీ ఆరంభంలోనే తొలిసారిగా 11,600 పాయింట్ల వద్ద ట్రేడ్ అయి సరికొత్త జీవనకాల గరిష్ఠానికి చేరింది. కాగా, సెన్సెక్స్ ఉదయం 38,400 వద్ద ప్రారంభమైంది. అయితే తర్వాత మార్కెట్లకు ఆ స్థాయిలో లాభాలు రాలేదు. లాభాల్లోనే నడుస్తున్నా, చివరకు వచ్చే సరికి సూచీలు ఒత్తిడికి గురయ్యాయి. స్వల్ప లాభాలతో ట్రేడింగ్‌ను ముగించాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ రూ.8లక్షల కోట్ల ఎంక్యాప్‌నకు చేరుకుని రికార్డు సృష్టించింది. బీఎస్ఈలో సంస్థ షేరు విలువ 52నెలల గరిష్ఠానికి చేరింది. బీఎస్ఈ సెన్సెక్స్ 51.01 పాయింట్ల లాభంతో 38,336.76 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 11.85 పాయింట్ల లాభంతో 11,582.75 పాయింట్లకు చేరింది. ఐటీ, ఫార్మా, ఎఫ్ఎంజీసీ షేర్లు లాభపడ్డాయి. బ్యాంకులు, మెటల్స్, ఆటో రంగాల షేర్లు నష్టపోయాయి. డాలరుతో రూపాయి మారకం విలువ రూ.70.10 వద్ద కొనసాగుతోంది. నేటి ట్రేడింగ్‌లో టెక్ మహీంద్రా, లార్సెన్, డా. రెడ్డీస్ ల్యాబ్స్, ఎన్‌టీపీసీ, హెచ్‌సీఎల్ టెక్ తదితర కంపెనీల షేర్లు లాభపడ్డాయి. టాటా మోటార్స్, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్, హిందాల్కో, గ్రాసిమ్ తదితర కంపెనీల షేర్లు నష్టాల పాలయ్యాయి.

## జియోకు రూ.2000 కోట్ల ఆస్తులు అమ్మిన ఆర్‌కామ్

దిల్లీ: రిలయన్స్ జియోకు ప్రణాళిక ప్రకారం మీడియా కన్వర్జెన్స్ నోడ్స్ (ఎంసీఎన్)ను అమ్మేసినట్లు రిలయన్స్ కమ్యూనికేషన్స్ వెల్లడించింది. అనిల్ అంబానీకి చెందిన ఆర్‌కామ్ సంస్థ 248 నోడ్లతో పాటు ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన ఆస్తులు కలిపి దాదాపు మొత్తం రూ.2000 కోట్ల విలువైన ఆస్తులను ముఖేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ జియోకు అమ్మే ప్రక్రియ పూర్తయినట్లు తెలిపింది. 5 మిలియన్ల చదరపు అడుగుల ప్రాంతాన్ని టెలికాం మౌలిక వసతుల కోసం ఉపయోగించనున్నారు. అన్నీ జియోకు బదిలీ చేసినట్లు ఆర్‌కామ్ ఓ ప్రకటనలో తెలిపింది.

ఇంకా రూ.25వేల కోట్ల విలువైన ఆస్తులను ఆర్‌కామ్ అమ్మనున్నట్లు తెలుస్తోంది. గత ఏడాది అనిల్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ కమ్యూనికేషన్స్.. రిలయన్స్ జియోతో ఒప్పందం కుదుర్చుకుంది. అప్పులు తగ్గించుకునేందుకు ఆర్‌కామ్ వైర్‌లెస్ స్పెక్ట్రమ్, టవర్, ఫైబర్ అండ్ ఎంసీఎన్ ఆస్తులను జియోకు అమ్మేసేందుకు అంగీకరించింది. 2017 డిసెంబరులోనే ఈ డీల్ ప్రకటించారు. 122.4 మెగా హెడ్జ్ 4జీ స్పెక్ట్రమ్, 43000 టవర్లు, 1,78,000 కిలోమీటర్ల ఫైబర్, 248 మీడియా కన్వర్జెన్స్ నోడ్స్ అమ్మకం ఈ డీల్‌లో ఉంది. గురువారం నోడ్స్ అమ్మకం పూర్తయ్యింది.

# గవర్నర్‌తో సీఎం కేసీఆర్ భేటీ



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ..గవర్నర్ నరసింహన్ తో సమావేశమయ్యారు. గురువారం రాజ్ భవన్ కు వెళ్లిన సీఎం... గవర్నర్ తో భేటీ అయ్యారు. తాజా పరిణామాలపై ఇరువురూ చర్చించినట్లు సమాచారం.

ప్రధానంగా కంటి వెలుగు కార్యక్రమం జరుగుతోన్న తీరును కేసీఆర్ వివరించినట్లు తెలిసింది. రైతుబీమా కింద రైతు కుటుంబాలకు వెంటనే పరిహారం చెల్లిస్తున్నట్లు చెప్పిన ముఖ్యమంత్రి... సంబంధిత వివరాలను గవర్నర్ కు చెప్పినట్లు సమాచారం. శాసనసభ సమావేశాల నిర్వహణ అంశం కూడా ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తోంది.

పాలనాపరమైన అంశాలతో పాటు రాజకీయ అంశాలు కూడా ఇరువురి భేటీలో చర్చకు వచ్చినట్లు తెలిసింది. వచ్చే నెల రెండో తేదీన ప్రగతి నివేదన సభ, తాజా రాజకీయ పరిణామాలను గవర్నర్ దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లినట్లు సమాచారం.

# లోయలో పడిన వాహనం

- 11 మంది మృతి
- ఓవర్‌లోడ్, అతివేగం వల్లనే ప్రమాదం
- హిమాచల్ ప్రదేశ్‌లో ఘటన




సిమ్లా: హిమాచల్ ప్రదేశ్‌లో దారుణం చోటు చేసుకుంది. రోహ్‌తక్ ప్రాంతంలోని రానినల్లా లోయవద్ద వాహనం బోల్తా పడటంతో 11మంది అక్కడికక్కడే మృతి చెందారు. మనాలి-లేహ్ జాతీయ రహదారి వైపు వెళ్తుండగా జరిగిన ఈ ఘటన గురువారం ఉదయం చోటు చేసుకుంది. కుల్లూ ఎస్పీ శాలినీ అగ్నిహోత్రి మాట్లాడుతూ.. ఈ వాహనం మనాలీ నుంచి చంబా జిల్లాలోని పంగికి వెళుండగా ఈ ఘటన జరిగింది. రానినల్లా ప్రాంతానికి చేరుకోగానే అదుపుతప్పి అక్కడే ఉన్న లోయలో పడింది. ఈ ఘటనలో 11మంది మృతి చెందారు. మరో ముగ్గురికి గాయాల య్యాయి. ఘటన జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ప్రస్తుతం ఇంకా ఇక్కడ సహాయక చర్యలు జరుగుతున్నాయి. ఇంకా మృతదేహాలను గుర్తించే పనిలో ఉన్నాం. ఓవర్‌లోడ్, అతివేగం వల్లనే ప్రమాదం జరిగింది. వాతావరణంలో మార్పుల కారణంగా ఆ ప్రాంతాన్ని దట్టంగా పొగమంచు కప్పేసింది. ప్రమాదానికి ఇది కూడా ఒక కారణం కావొచ్చు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాం అని తెలిపారు.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750

## హిందూ ఆలయంలో

# ఈద్ ప్రార్థనలు..

## కేరళలో ఆసక్తికర సంఘటన..



న్యూఢిల్లీ: భారీ వర్షాలు, వరదలలో అతలాకుతలమైన కేరళలో.. మత సామరస్యానికి అచ్చమైన ప్రతీకగా ఓ ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. త్రిస్సూర్ జిల్లాలోని కొచ్చుకడవు గ్రామంలో మసీదు ఇప్పటికీ వరద నీటిలోనే ఉండిపోయింది. అందులోకి ప్రవేశించే అవకాశం లేకపోవడంతో బక్రీద్ ప్రార్థనలకు స్థలం కోసం ముస్లింలు ఆందోళన చెందారు. దీంతో వారు ప్రార్థనలు చేసుకునేందుకు వీలుగా ఓ హిందూ ఆలయం ముందుకొచ్చింది. పురప్పుల్లికవు రత్నేశ్వరి ఆలయ ప్రాంగణంలో ఈద్ ప్రార్థనలు జరుపుకోవాలంటూ ఆలయ యాజమాన్యం ఆఫర్ చేసింది. ముస్లింలు హిందూ ఆలయాన్ని శుభ్రం చేయడం, హిందువులు ముస్లింలకు సహకరించడంపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. దీని తాలూకు వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈద్ ప్రార్థనల కోసం ఆలయం గేట్లు తెరిచిన హిందువులకు కృతజ్ఞతలు, ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. మతం పేరుతో దేశంలో శాంతి, ఐక్యతలను దెబ్బతీసేందుకు ప్రయత్నించే మత శక్తులకు ఇది చెంపపెట్టు... అని ఈ వీడియో పోస్టు చేసిన అజీమ్ ఆజాద్ పేర్కొన్నారు. ఫేస్‌బుక్‌లో పోస్టు చేసిన కొద్ది గంటల్లోనే ఈ వీడియో 1900 మందికి పైగా వీక్షించారు.

# టీ-20లకు ప్రముఖ భారత బౌలర్ గుడ్‌బై



ముంబై: టీం ఇండియా మహిళ జట్టు సీనియర్ క్రికెటర్, పేస్ బౌలర్ ఝులన్ గోస్వామి టీ-20లకు గుడ్‌బై చెప్పింది. 68 మ్యాచుల్లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ఆమె అంతర్జాతీయ టీ-20ల నుంచి రిటైర్ అవుతున్నట్లు అధికారికంగా ప్రకటించింది. తన టీ-20 కెరీర్‌లో గోస్వామి మొత్తం 58 వికెట్లు తీసింది. 2012లో ఆస్ట్రేలియాతో జరిగిన టీ-20 మ్యాచ్‌లో ఫైవ్ వికెట్ హౌల్ కూడా సాధించింది. ఈ సందర్భంగా ఆమెకు మద్దతు ఇచ్చిన బీసీసీఐ, తోటి క్రికెటర్లు గోస్వామి కృతజ్ఞతలు తెలిపింది. బీసీసీఐ, తోటి క్రికెటర్లు ఆమె భవిష్యత్తులో మరిన్ని అద్భుత విజయాలు సాధించాలని కోరుకున్నారు. మిగితా రెండు ఫార్మాట్లలో(టెస్టులు, వన్డేల్లో) ఆమె రాణించి.. మరిన్ని ఘనతలు సాధించాలని వాళ్లు ఆకాంక్షించారు. 2006లో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఝులన్ టీ-20 క్రికెట్‌లో ఆరంగేట్రం చేసింది. అంతేకాక.. ఎక్కువ మ్యాచుల్లో భారత్‌కు ప్రతినిధ్యం వహించిన క్రికెటర్లలో ఝులన్ గోస్వామి మూడో స్థానంలో ఉంది. ఈ ఏడాది ఆసియా కప్‌లో భాగంగా జూన్ 10వ తేదీన బంగ్లాదేశ్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్ ఝులన్ ఆడిన చివరి టీ-20 మ్యాచ్. అయితే ఈ మ్యాచ్‌లో భారత్ ఓటమిపాలైంది. అంతేకాక అంతర్జాతీయ వన్డేల్లో 200 వికెట్లు తీసిన తొలి మహిళ క్రికెటర్‌గా ఝులన్ ఈ ఏడాది ఆరంభంలో ఘనత సాధించింది.

# చంద్రగిరిలో వేధిస్తున్న ఏఈవో

## లైంగిక వేధింపుల కలకలం

## అధికారులకు ఫిర్యాదు చేసినా శూన్యమే!

తిరుపతి: తిరుమల తిరుపతి దేవస్థానం(తితిదే)లో లైంగిక వేధింపుల కలకలం రేగింది. తితిదే ఆధ్వర్యంలో ఉన్న చిత్తూరు జిల్లా చంద్రగిరి మండలం శ్రీనివాసమంగాపురంలోని కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ ఏఈవో తనను లైంగికంగా వేధింపులకు గురిచేస్తున్నట్లు ఆలయంలో అటెండర్‌గా పనిచేస్తున్న మహిళా ఉద్యోగి కుమార్తె ఆరోపిస్తున్నారు. దీనిపై ఈ నెల 19న చంద్రగిరి పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదంటూ బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. తన తల్లి ఎస్ఆర్‌లో తన పేరు చేర్చడానికి ఏడు నెలలుగా ఏఈవో వేధిస్తున్నారని తెలిపారు.

ఈ వ్యవహారంపై తితిదే అధికారులను కలిసి ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేయాల్సి వచ్చిందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని బాధితురాలు కోరుతున్నారు.



Facilities:
- 22 A.C. Rooms
- Mini A.C. Conference Hall
- Tv & Telephone available in all Rooms
- Standby Generator Power
- Laundry & Dry Cleaning
- 24hrs Hot & Cold Water
- Travel Assistance
- Lift Facility

| Tariff | Non A/c. | A/c. |
| --- | --- | --- |
| Single Occupancy | 600/- | 850/- |
| Double Occupancy | 800/- | 950/- |

HOTEL VIJAYABHANU
Opp : C.M.R. Shopping Mall, Near Jagadamba Centre,
Visakhapatnam - 02. Ph : 2709799, 2709299, Ct : 98665 49555



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com